నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
సోమవారం | 22 జులై 2024 పేజీలు 8

# సమాజంలో గురువులకు విశిష్ట స్థానం

- మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ.వెంకటేష్

**కర్నూలు కల్చలర్, మేజర్‌న్యూస్:** ప్రాచీన కాలం నుంచి మన దేశంలో గురువులకు విశిష్ట స్థానం ఉందని, గురువులను గౌరవించడం మన ధర్మమని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. ఆదివారం నగరంలోని టీజీవీ కళాక్షేత్రంలో గురుపూర్ణిమ సందర్భంగా 100మంది గురువులను సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీజీ వెంకటేష్‌తోపాటు పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

మిగతా 2లో



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న దృశ్యం

## మన ఎమ్మెల్యేలు సమస్యల పై

# 'గళం' వినిపిస్తారా?

8లో

- ఉమ్మడి జిల్లాలో సవాళ్లు విసురుతున్న సమస్యలు
- కొత్త ప్రభుత్వం పై కోటి ఆశలు
- 14 మంది ఎమ్మెల్యేల్లో 7 మంది కొత్తవాళ్లే
- తెదేపా ఎమ్మెల్యేలు నోరు విప్పుతారా?
- కర్నూలు జిల్లాను వేధిస్తున్న సాగునీటి సమస్య, వలసలు
- నేటి నుండి అసెంబ్లీ సమావేశాలు



టి.జి. భరత్ (కర్నూలు)



బివి. జయనాగేశ్వరరెడ్డి(ఎమ్మిగనూరు)



పార్థసారథి (ఆదోని)



బొగ్గుల దస్తగిరి (కోడుమూరు)



విరూపాక్షి (ఆలూరు)



కెఇ శ్యాంబాబు(పత్తికొండ)



బాలనాగిరెడ్డి (మంత్రాలయం)

కర్నూలు ,మేజర్‌న్యూస్ బ్యూరో :

రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువు తీరిన తర్వాత తొలిసారి అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు నేటి నుండి జరగబోతున్నాయి. ఐదు రోజుల పాటు సమావేశాలు నిర్వహించనున్నారు. ఈ సమావేశాలు ఉమ్మడి జిల్లా నుండి అసెంబ్లీకి ఎన్నికైన ఎమ్మెల్యేలకు సవాలేనని చెప్పాలి. జిల్లాలో 14 అసెంబ్లీ నియోజక వర్గాలుండగా, తెదేపా 11 స్థానాల్లో, వైకాపా 2 స్థానాల్లో, భాజపా ఒక్క స్థానంలో విజయం సాధించాయి. విభజిత కర్నూలు జిల్లాలో 7 అసెంబ్లీ నియోజకవర్గాలుండగా, ఐదు మంది అసెంబ్లీకి వెళ్లడం ఇదే తొలిసారి. ఇక, నంద్యాల జిల్లాలో ఇద్దరు కొత్తగా అసెంబ్లీలోకి అడుగు పెడుతున్నారు. అనేక సమస్యలు సవాళ్లు విసరుతున్న నేపథ్యంలో ఉమ్మడి జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యేలు గళం విప్పు తారా? ప్రజల ఇబ్బందులను అసెంబ్లీ సమావేశాల్లో చర్చకు తీసుకురావడంలో సఫలీకృతులవుతారా? అన్నది ఆసక్తికరంగా మారింది.మొదటిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన టి.జి.భరత్ మంత్రివర్గంలో స్థానం సాధించి సంచలనం సృష్టించారు. నంద్యాల జిల్లా నుండి మంత్రులుగా ప్రాతినిధ్యం వహిస్తున్న ఎన్ఎండి ఫరూక్‌కు చాలా అనుభవం ఉండగా, బనగానపల్లె నుండి ఎన్నికై మంత్రి పదవిని దక్కించుకున్న బి.సి.జనార్ధన్‌రెడ్డికి మంత్రిగా ఇదే తొలి అనుభవం. కర్నూలు జిల్లాలో టి.జి.భరత్‌తోపాటు బొగ్గుల దస్తగిరి (కోడుమూరు), కెఇ శ్యాంబాబు (పత్తికొండ), విరూపాక్షి (ఆలూరు), పార్థసారథి (ఆదోని) అసెంబ్లీకి వెళ్లడం ఇదే తొలిసారి. ఇక, కర్నూలు జిల్లా మంత్రాలయం నుండి ఎమ్మెల్యేగా ఎన్నికైన బాలనాగిరెడ్డి, ఎమ్మిగనూరు నుండి ఎన్నికైన డాక్టర్ జయనాగేశ్వరరెడ్డికి ఇప్పటికే ఎమ్మెల్యే లుగా అనుభవం ఉంది. ఇక, నంద్యాల జిల్లాలో గిత్తా జయసూర్య (నందికొట్కూరు), కోట్ల జయసూర్యప్రకాశ్ రెడ్డి (డోన్) కొత్తగా అసెంబ్లీలోకి అడుగు పెట్టారు. కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి గతంలో కేంద్రమంత్రిగా పని చేసిన అనుభవం ఉన్నా అసెంబ్లీకి వెళ్లడం ఆయనకు ఇదే తొలిసారి. బుడ్డా రాజశేఖరరెడ్డి (శ్రీశైలం), గౌరు చరిత (పాణ్యం), బిసి జనార్ధన్‌రెడ్డి (బనగానపల్లె), ఎన్ఎండి ఫరూక్ (నంద్యాల), భూమా అఖిలప్రియ (ఆళ్లగడ్డ)లకు అసెంబ్లీ వెళ్లడం కొత్తేమీ కాదు. పాత తరంతో పాటు కొత్త తరం అసెంబ్లీలోకి అడుగు పెడుతున్న సమయంలో ప్రజల పక్షాన గళం విప్పడంలో ఎవరు ఎలా వ్యవహరిస్తారన్నది ఆసక్తికరంగా మారింది.



ఎన్ఎండి .ఫరూక్ (నంద్యాల)



భూమా అఖిలప్రియ (ఆళ్లగడ్డ)



బిసి జనార్ధన్‌రెడ్డి (బనగానపల్లె)



గౌరు చరిత (పాణ్యం)



కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి (డోన్)



గిత్తా జయసూర్య (నందికొట్కూరు)



బుడ్డా రాజశేఖరరెడ్డి (శ్రీశైలం)

### శ్రీశైల జలాశయానికి

## క్రమంగా పెరుగుతున్న వరద నీరు

- జూరాల ప్రాజెక్టు నుండి 1,14,645 క్యూసెక్కుల వరద
- 822.5 అడుగులకు చేరిన నీటిమట్టం



2లో

శ్రీశైలంలో డ్యాంలో నీటి దృశ్యం

### జ్ఞానబోధతో దైవానికి

## దగ్గర చేసేవాడు గురువు

- జ్ఞానాన్ని సాధించే ఆచారానికి గురుపౌర్ణమి భూమిక
- వైభవంగా గురు వ్యాసపూర్ణిమ వేడుకలు



2లో

పట్టణంలోని నాగులకుంట శ్రీషిరిడీ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక అలంకరణలో శ్రీసాయినాథ్ మహారాజ్

## మట్టి దొంగల దోబుచులాట..!!

- అధికార పార్టీలో చక్రం తిప్పుతున్న షటిలర్
- అంతా తానై చుట్టాలకు మట్టి
- రూ.30 లక్షల నజరాన..అధికారులకు బెదిరింపులా..?
- దేశాయి చెరువు మట్టి తరలింపు పై డిప్యూటీ కలెక్టర్ చిందులు
- షటిలర్ రాజకీయాలతో అధికార పార్టీ నేతల్లో ముసలం
- జెండా పట్టని వ్యక్తికే పట్టమా..!!



2లో

సూర్య



# మట్టిదొంగల..దోబుచులాట..!!



**ఎమ్మిగనూరు , మేజర్‌న్యూస్ ప్రతినిధి :** అక్రమ మట్టి దోపిడిలో దోబూచులాట.. సెలవు దినంలోనే చేరువులోకి వంద ట్రాక్టర్లు.. అదికార పార్టీలో చక్రం తిప్పుతున్న షెటీలర్.. గెలిచిన ప్రజాప్రతినిధి ఎక్కడున్నారో తెలీదు కాని గెలిపించిన పార్టీ కేడర్‌ను కూడా లెక్క చెయ్యకుండా అన్నింటా తానే ముందుండి దోచేసుకుంటున్నారని ఎమ్మిగనూరు తెలుగు తమ్ముళ్లు నిస్తేజంగా ఉంటున్నారు.. అధికారులకు బెదిరింపులకు మొదలుకుని చెరువు మట్టి, తుంగభద్ర నదితో పాటు వాగులు, వంకల్లో ఇసుక దోపిడితోనే ఆగక అక్రమ మద్యం దందాకు ఊతమిస్తూ దూసుకుపోతున్న షెటీలర్ అంతా తానై తెదేపాలో చక్రం తిప్పుతూ అనుమతులు లేకున్నా ఇటుకల బట్టీల యజమానులతో సుమారు 30 లక్షల రూపాయలు నజరానా పొంది నందవరం మండలంలోని రైతులకు సాగునీటి చెరువు అయిన దేశాయి చెరువు మట్టి అక్రమంగా తరలించేందుకు దారులు వేశారు. కింది స్థాయి అధికారులను ఇందుకోసం బెదిరించి నట్లు తెలుస్తుంది. ఇక్కడొక్కటే కాదు ఎమ్మిగనూరు ప్రాంతంలో ఏది జరపాలన్నా అందెవేసిన చెయ్యి అయనదే కావడం తమ్ముళ్లు జీర్ణించుకోలేక పోతున్నారు. గత ప్రభుత్వలో మంత్రాలయం వైకాపా నేతలతో జతకట్టి తిరిగిన షెటీలర్ నేడు ఎమ్మిగనూరు అదికార పార్టీలో కీలక భూమిక పోషిస్తున్నారు. నాయకుని గెలుపు కోసం జెండా పట్టిన వారు కాకుండా జెండా మోయ్యని వారి పెత్తనంపై అంతా గుస్సాగా ఉన్నారు. పార్టీ జెండా పట్టని వ్యక్తికి పెత్తనం ఏంటని మదన పడుతున్నారు. ఇదిలా ఉండగా మట్టి దోపిడి ఎంతటి వారున్నా ఉపేక్షణ లేదంటూ ఆదోని డిప్యూటి కలెక్టర్ ఎమ్మిగనూరులో అధికారుల సమావేశంలో చిందుల వేసినట్లు సమాచారం. దీంతో అక్కడి అధికారులు గత మూడురోజుల క్రితం మట్టి తరలింపును ఆపేశారు. ఐదు రోజుల క్రితం నందవరం తాశీల్దారు ట్రాక్టర్లను పట్టుకుని వదిలేయ్యడం కూడా విమర్శలకు తావిచ్చింది. ఇప్పుడు ఆయన బదీలపై సొంత జిల్లాకు వెళ్లిపోయ్యారు. కానీ అధికార పార్టీలో నియోజకవర్గంలో చక్రం తిప్పుతున్న ఓ షెటిలర్ ఆదేశానుసారం ఇటుకల బట్టీల వారు దేశాయి చెరువులోని మట్టిని ఆదివారం సెలవుదినం కావున దోచేసుకుంటున్నట్టు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.. అక్కడ మట్టిని రైతులకు అందించి వారి భూములు సార వంతానికి వెసులుబాటు కల్పించాల్సిన అధికారులు ఇలా అక్రమంగా దోచేస్తున్న అక్రమార్కులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదదని ప్రజా సంఘాలు సైతం నిలదీస్తున్నాయి. గత పాలకులు నందవరం మండలంలో హాలహర్వి పంచాయితీ పరిధిలోని నాలుగు గ్రామాల కార్యకర్తలకు, నాయకులకు చెరువు మట్టి విషయం అంటగట్టే విదానం ఉండేది.. ఎమ్మిగనూరు ప్రాంతంలో అధికంగా ఇటుకల బట్టీలు వెలిగిపోతున్న నేపద్యంలో చెరువులలో మట్టికి బలే గిరాకి తగిలింది. ఇదే అదునుగా బావించిన కింది స్థాయిలో ఉన్న తమ్ముడు సంపాదనపై కన్నెసి తనతో పాటు ఎమ్మిగనూరు ప్రాంతంలో స్థిరపడిన షెటిలర్‌లను వెనకుండి సంపాదనకు మార్గాలు వేస్తున్నట్లు వ్యవమారం నడిపిస్తున్నారు అనేది బలంగా కనిపిస్తుంది. ఇదొక్కటే కాదు వారి దందాలు కొక్కొల్లలు అదికార పార్టీకి చెడ్డపేరు తెచ్చిపెట్టేలా కనిపిస్తున్నాయి.

**ఇటుకలు మరింత ప్రియంగా.. సొంతింటి కళ సాకారం అయ్యేనా :** రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక ఇసుక పాలసీలో మార్పులు తీసుకొచ్చి ఉచిత ంగా ఇసుక అందిస్తాం అన్నా అది నెరవేరలేదు .. ఇసుక ఉచ్చితమే కాని రవాణా ఖర్చులంటూ పాల పాలసీకి చేరువలోనే ఇసుకను అందిస్తున్నా రు. ఇక ఇటుకల బట్టీలకు నేత కింద మేతలు తోడుగా లక్షల్లో నజరానాలు పుచ్చుకుంటే ఇటుకల బట్టీల వారు ఇటుకలు ప్రియం చెయ్యక మానుకుంటారా.. ఇక ముందు సామాన్యుడి సొంతింటి కల సాకారం కానుందా.. అంటే ఇటుకలు, ఇసుకతోనే ఇంటి కల నెరవేరద ని అర్థం అవుతుంది. భవన నిర్మాణ కార్మికుల బతుకు బండి ఎలా లాక్కుంటారో వేచిచూడాలి.

**అనుమతులు ఇవ్వలేదు.. ఎల్ఎల్‌సి డీఈ :** తుంగభద్ర దిగువ కాలువ కింద ఉన్న వేశాయి చెరువులో మట్టి తరలింపుకు అనుమతులు పొంది నట్లు ఎల్ఎల్‌సి డిఈ లక్ష్మన్‌కుమార్‌ని మేజర్‌న్యూస్ వివరణ కోరగా ఎవరికి అనుమతులు ఇవ్వలేదన్నారు. అక్రమమట్టి తవ్వకాలపై ఉన్నతా ధికారులకు తెలిపి చర్యలు తీసుకుంటాం అని వివరణ అందించారు.

## శ్రీశైల జలాశయానికి క్రమంగా పెరుగుతున్న వరద నీరు

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** కృష్ణనది పరివాహాక ప్రాంతాల నుంచి శ్రీశైల జలాశయానికి వరద ప్రవాహం క్రమంగా పెరుగుతుంది.ఎగువ రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురవడంతో కృష్ణ పరివాహాక ప్రాంతాల నుండి శ్రీశైలానికి వరద నీరు ప్రవహిస్తుంది.ఆదివారం 6 గంటలకు సమయానికి జూరాల ప్రాజెక్టు గేట్లు,విద్యుత్ ఉత్పత్తి ద్వారా మొత్తంగా 1,14,645 క్యూసెక్కుల నీరు వచ్చి చేరింది.తుంగభద్ర నది ద్వారా కూడా భారీగా వరద నీరు చేరనుంది.జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు నీటి నిల్వ సామర్థ్యం 215.807 టీఎంసీలు కాగా ప్రస్తుతం డ్యాం నీటిమట్టం 822.5 అడుగులుగా నీటి నిల్వ సామర్థ్యం 42.7386 టీఎంసీలుగా నమోదైంది.

## సమాజంలో గురువులకు విశిష్ట స్థానం

(మొదటి పేజి తరువాయి)

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠాలతోపాటు సమాజం లో జీవనశైలిని నేర్పాలన్నారు. మార్గదర్శకంగా జీవించాలన్నారు. ప్రభుత్వాలు ఉపాధ్యాయులకు తగిన గుర్తింపు ఇస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కేవీ సుబ్బారెడ్డి విద్యాసంస్థల అధినేత కేవీ సుబ్బారెడ్డి, టీజీవీ కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య, హిందూ ఉపాధ్యాయ సంస్థ నాయకులు, ఇస్కాన్ ప్రతినిధి ప్రభురామక్రిష్ణ పాల్గొన్నారు.

## అప్పుల బాధతో వ్యక్తి మృతి..

**వెల్దుర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పుల్లగుమ్మి గ్రామంలో అప్పుల బాధ తాళలేక గ్రామానికి చెందిన అడ్డే(వడ్డే)మద్దిలేటి 52 వ్యక్తి ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం చోటుచేసుకుంది.. వివరాల్లోకి వెళితే మద్దిలేటి కి దాదాపు 8 లక్షల రూపాయలు అప్పు చేసినట్లు సమాచారం ఈయన గతంలో గ్రామంలోని కొంత మంది రైతుల దగ్గర కౌలుకు పొలం తీసుకుని సాగు చేస్తుండేవాడనీ గ్రామస్తులు కొంత మంది తెలిపారు. సరిగ్గా పంటలు చేతికి అందకపోవడంతో చేసిన అప్పు ఎలా తీర్చాలో సతమతమౌతూ వారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకు న్నట్లు స్థాని కులు తెలిపారు. మృతునికి భార్య, నలుగురు కూతుర్లు, కుమారుడు ఉన్నారనీ తెలియజేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

## 14 మందిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు

**హొళగుంద,మేజర్‌న్యూస్ :** హొళగుంద పోలీసు స్టేషన్ పరధిలోని ముద్దటమాగి గ్రామంలో ఈ నెల 17వ తేది మొహర్రం రోజున జరిగిన గొడవలో 14 మందిపై ఎస్సీఎస్టీ అట్రాసిటి కేసును నమోదు చేసినట్లు ఎస్ఐ పెద్దయ్యనాయుడు ఆదివారం రాత్రి విలేకరులకు తెలిపారు.మొహర్రం సందర్భంగా దేవుళ్ళు ఏటికి వెళ్లే సమయంలో ఆలాయిలో డప్పు కొట్టే విషయంలో గొడవ పడి కొట్టినందుకు నాగేంద్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు తిమ్మారెడ్డితో పాటు మరో 13 మందిపై ఎస్సీఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# జ్ఞానబోధతో దైవానికి దగ్గర చేసేవాడు గురువు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**

సనాతన హైందవ సమాజంలో గురువుకు తల్లిదండ్రుల తరువాత స్థానం గురువుకే దక్కుతుంది. పూర్వకాలంలో గురువులను శిష్యులు ప్రసన్నం చేసుకుని వారి నుంచి విద్యాబుద్ధులు నేర్చుకొనేవారు. ఆశ్రమంలోనే ఆయనతో పాటు నివశించేవారు. ఆషాడ శుద్ధపౌర్ణమిని గురుపూర్ణిమ వ్యాసపూర్ణిమ అని కూడా అంటారు. గురు పూర్ణిమ రోజునే వ్యాస మహర్షి జన్మించినట్లు పురాణాలు చెబుతున్నాయి. ఆయన జన్మదినాన్ని ఒక మహాపర్వదినంగా జరుపుకోవ డం తరతరాలుగా వస్తోంది. గురుపౌర్ణమి అంటే తమకు సమీపంగా నివశిస్తున్న తపస్సంపన్నులను పూజించి జ్ఞానాన్ని సాధించే ఆచారానికి గురుపౌర్ణమి భూమికగా నిలుస్తుందని పండితులు పేర్కొంటున్నారు. ఎల్లప్పుడు ఆధ్యాత్మిక చింతన, భక్తిజ్ఞానం కలిగి ఉండాలన్నారు. వ్యాసపూర్ణిమ రోజున మహామునిని ప్రార్థిస్తే ఆయన అనుగ్రహం లభిస్తుందని పండితులు వివరిస్తున్నారు. ఆదివారం గురుపౌర్ణమి పురుస్కరించుకుని పట్టణంలోని శ్రీనాగులకుంటలో వెలసిన శ్రీషిరిడీ సాయినాథుని ఆలయంలో బాబాను అత్యద్భుతంగా అలంకరించారు. భక్తుల దర్శనంతో ఆలయం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. పట్టణంలోని బొమ్మలసత్రంలో వెలసి న సాయిబాబా ఆలయం, బైటిపేటలోని అమ్మవారి ఆల యంలో వెలసిన శ్రీసాయినాథుడు, శ్రీజంబులాపరమేశ్వరీ దేవి ఆలయం ఎదుట వెలసిన శ్రీసాయినాథుని ఆలయం తో పాటు పలు ఆలయంలో వెలసిన సాయినాథునికి ప్రత్యేక హారతులతో శ్రీసాయినాథ్ మహారాజ్‌కు జై అంటూ భక్తులు బాబాను దర్శించుకున్నారు. పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో వెలసిన అమ్మ స్ఫటిక లింగేశ్వర స్వామి ఆలయంలో శ్రీఅచలపరిపూర్ణ యోగానంద పాములేటి ఆశీస్సులతో యోగానంద ఆధ్వర్యంలో గురుపౌర్ణమి వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా వ్యాసభగవానుని విగ్రహానికి అభిషేకాలు చేశారు. అలాగే దివంగత శ్రీఅచల పరిపూర్ణయోగానంద పాములేటి స్వామి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం లోకకల్యాణార్థం హోమాలు నిర్వహించారు. ఈసందర్భం గా టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ బైటిపేట చౌడేశ్వరీ దేవి ఆలయంలో వెలసిన శ్రీసాయినాథునికి, శ్రీజంబులా పరమేశ్వరీ ఆలయం ఎదురుగా ఉన్న శ్రీషిరిడీ సాయిబాబా ఆలయం, విశ్వనగర్, పొన్నాపురం, సాంబ వరం గ్రామాల్లోని ఆలయాల్లో పాల్గొని అన్నదానం ప్రారం భించారు. ఈసందర్భంగా ఆలయ నిర్వాహకులు ఫిరోజ్‌ను సన్మానించారు. తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి విశ్వనగర్‌లోని సాయి బాబా దేవాలయం, పొన్నాపురం గ్రామంలోని శ్రీషిరిడీ సాయి సత్సంగ్ జ్ఞాన మందిరం, శ్రీజంబులాపరమేశ్వరీ ఆలయం ఎదురుగా వెలసిన సాయిబాబా ఆలయాల్లో పాల్గొని బాబాను దర్శించుకున్నారు. ఆలయాలను విద్యుత్ బల్బులతో అలంకరించడంతో ఎంతో శోభను సంతరించు కున్నాయి ఆలయాలు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



బాబా దర్శనం కోసం వేచివున్న భక్తులు



శ్రీసాయినాథుడిని దర్శించుకుంటున్న మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి



అమ్మవారి ఆలయంలో వెలసిన సాయిబాబాను దర్శించుకున్న ఎన్ఎండి ఫిరోజ్



బొమ్మలసత్రం ఆలయంలో బాబాను దర్శించుకుంటున్న భక్తులు



శ్రీఅమరయోగాశ్రమంలో హోమాలు చేస్తున్న భక్తులు



శ్రీవేదవ్యాసుల విగ్రహానికి పూజలు చేస్తున్న యోగానంద కుటుంబ సభ్యులు



అన్నదానంను ప్రారంభిస్తున్న ఎన్ఎండి ఫిరోజ్

# మాపైన వాళ్ళు దాడిచేశారు- పార్టీలకు సంబంధంలేదు



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఖాసింసాహెబ్

**కోసిగి మేజర్ న్యూస్:** సాతనూరు గ్రామంలో నమాజ్ చేస్తుండగా దాడులు చేసినట్లు నవాజ్, నజీర్ అనేవారు మాపై దాడులు చేశారంటూ మాయమాటలుచెప్పి వారే మాపై దాడులు చేశారని వక్ఫోర్డ్ ముల్లా ఖాసీంసాబ్‌తోపాటు వారి కుమారులు విలేకర్ల ముందు వాపోయారు. గ్రామంలో జామియా మసీదు ముత్తవల్లిగా రాష్ట్ర వక్ఫోర్డ్ ముల్లా ఖాసీంసాబ్‌ను 2022లో నియమించి 1048 విడుదల చేయడం జరిగిందన్నారు. అప్పటి నుండి ఇప్పటివరకు జామామసీదు బాగోగులు వాటి ఆస్తులను ముక్తవల్లిగా మేమే చూసుకునేవారన్నారు. వక్ఫోర్డ్ భూములపై అదేగ్రామానికి చెందిన ఖాజాబందేనవాజ్, నజీరహ్మద్, పింజర్ మహ్మద్, పింజరి ఖాదర్‌భాష అనేవారు వక్ఫోర్డ్ భూములు మాకే చెందాలని గొడవ పడుతుండేవారు. అయితే దీనిపై 2024 జులై11న హైకోర్డులో పిటిషన్ వేశామన్నారు. దీనితో కోర్డు మాకు అనుకూలంగా రావడంతో దీన్ని సహించని వారు మాపై దాడులు చేశారని, దీంట్లో ఎలాంటి రాజకీయ ప్రమేయంలేదని కావున వారిపై కఠినచర్యలు తీసుకోవాలణి ఖాసీంసాహెబ్, కుమారులు జిలాన్, మహ్మద్‌ఖాజా, అబ్దుల్లా కోరారు. అయితే ప్రస్తుతం ఆదోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సపొందుతున్నామన్నారు. ఖాసీంసాహెబ్‌కు బలమైన గాయలాలు కావడంతో పరిస్థితి విషమంగా ఉందని కుమారులు ఆరోపించారు.కేసునమోదు చేసుకొని తగినచర్యలు తీసుకోవాలని కోరారు.

# మెరుగుపెడుతామంటూ మునిగిపోయారు

- వెండి ఆభరాణాలకు మెరుగుపెడుతామని మోసం
- చింతకుంటలో మెరుగుపెడుతామంటూ మోసం చేసిన యువకులు
- మోసాన్ని పసికట్టిన గ్రామస్తులు - పోలీసులకు అప్పగింత



మెరుగుపేరుతో మోసపోయిన చింతకుంట గ్రామస్తులు

**కోసిగి,మేజర్‌న్యూస్:** అనుకున్నదొక్కటి-అయినది ఒక్కటి బోల్తాపడ్డాయిలే బుల్‌బుల్ పిట్ట అనే పాట కోసిగి మండలంలోని చింతకుంట గ్రామంలో వెండి ఆభరణాలకు మెరుగు పెడుతామంటూ యువకులు చేసిన మోసాన్ని పసికట్టడంతో యువకులు మెరుగు పేరుతో పూర్తిగా మునిగిపోయిన సంఘటన కోసిగి మండలంలో కనిపించింది. తాటిని తన్నేవాడుంటే వాడి తలను తన్నేవాడు ఉంటాడనే సామెత చింతకుంట గ్రామంలో గ్రామస్తులు చేసి చూపించారు. ఆదివారం ఉదయం తెల్లవారుజామున బీహార్ రాష్ట్రానికి చెందిన నలుగురు యువకులు వెండి, బంగారం ఆభరణాలకు మెరుగుపెడతామని గ్రామస్తుల దగ్గర నుండి వెండి ఆభరణాలను తీసుకోవడం జరిగింది. ఇలా ఉదయం నుండి మద్యాహ్నం వరకు ఆ యువకులు మె రుగు పని కొనసాగు తూనే ఉంది. అయితే మెరుగులో అసలు బరువున్న తగ్గి కొత్త బరువు కనిపించడంతో గ్రామస్తులు ఆశ్చర్యానికి గురయ్యారు. ఇలా ఒకరుకాదు, ఇద్దరుకాదు వెండి ఆభరణాలను వారికి తెలియకుండా మెరుగు పేరుతో దోపిడీ చేస్తూ యువకులు తమపనిని పూర్తిచేస్తున్నారు. అయితే చివరికి గ్రామస్తులు తమ వెండి ఆభరణాల బరువు తగ్గి వాటి రూపాలు కూడా మారిపోవడంతో అనుమానం వచ్చి ఆ బీహార్ యువకులను పట్టుకొని ప్రశ్నించాగా అక్కడి నుండి ఓ యువకుడు పరారు కావడం జరిగింది. గ్రామస్తులుకు అనుమానం మళ్ళీ ఎక్కువ కావడంతో ముగ్గురి యువకులను తాళ్ళతో బంధించి గట్టిగా అడగగా మెరుగు పేరుతో మోసం చేసినట్లు అంగీకరించడం జరిగింది. దీనితో గ్రామస్తులు ఆ యువకులకు దేహశుద్ధిచేసి పోలీసులకు అప్పగించడం జరిగింది. అయితే పోలీసులు ఆ యువకులను అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నట్లు తెలిసింది.



తాళ్ళతో బంధించిన బీహార్ యువకులు

# నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి..

**రజక సంఘం ఎమ్మార్పీఎస్..మాల మహానాడు డిమాండ్...**

**పాములపాడు,మేజర్ న్యూస్ :** చాకలి లింగస్వామి మృతికి కారకులైన నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని రజక సంఘం ఆల్ ఇండియా ధోబి మహాసంగ్ రాష్ట్ర అధ్యక్షులు జిల్లెల్ల శ్రీరాములు ఎమ్మార్పీఎస్ నంద్యాల జిల్లా కన్వీనర్ ఎల్ స్వాములు మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కలబండి అంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సందర్భంగా నంద్యాల జిల్లా పాములపాడు మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం దగ్గర మండల రజక సంఘం నాయకులు రామకృష్ణ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తూ వారు మాట్లాడుతూ నంద్యాల జిల్లా పాములపాడు మండలం ఇస్కాల గ్రామానికి చెందిన చాకలి లింగస్వామి నీ అతి కిరాతకంగా చంపిన దుండగులను వెంటనే అరెస్టుచేసి కఠినంగా శిక్షించాలని అలాగే ఆ కుటుంబానికి మృతుడు యజమాని కాబట్టి కుటుంబానికి జీవనాధారం మృతుడు లింగస్వామి కాబట్టి 25లక్షల ఎక్స్రేషియా 5 ఎకరాల వ్యవసాయ భూమిని ఇచ్చి అతని ఇద్దరి ఆడపిల్లలను ప్రభుత్వమే బాధ్యత తీసుకొని ఉన్నత చదువులు



చదివించి ఆదుకోవాలని వారన్నారు. అతని భార్యకు ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం.లేదంటే జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు.మృతుడు చాకలి లింగస్వామి కుటుంబానికి ఎమ్మార్పీఎస్ మాల మహానాడు అండగా ఉంటుందని వారన్నారు.రజక సంఘం జిల్లా నాయకులు ఆత్మకూరు వెంకటేశ్వర్లు పాములపాడు బి రామకృష్ణుడు జే పెద్దమదిలేటి సి ధర్మయ్యఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నామినేటెడ్ పదవుల భర్తీలో బీసీలకు న్యాయం చేస్తాం

**ఆదోని, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కురువ కులస్తులకు నామినెటెడ్ పోస్టుల భర్తీలో తెలుగుదేశం పార్టీని నమ్ముకొని కష్టపడి పనిచేసిన కురువ కులస్తులకు అవకాశం ఇవ్వాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖమంత్రి సవితమ్మను ఆదివారం విజయవాడలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నామినెటెడ్ పోస్టుల భర్తీ విషయంలో కురువ కులస్తులకు న్యాయం చేయాలని కురువ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుడిసె శివన్న, కర్నూలు జిల్లా కురువ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రంగస్వామి, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు శ్రీలీలమ్మ, విజయలక్ష్మీ, జిల్లా ఉపాధ్యక్షుడు పెద్దపాడు ధనుంజయ, కొత్తపల్లి దేవేంద్ర, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, నాగశేషులు, మహేష్‌లు మంత్రికి వినతిపత్రం అందజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, ఈ సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్ళి బీసీలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.



మంత్రిని కలిసిన కురువసంఘం నాయకులు




# విచ్చలవిడిగా బెల్ట్ షాప్‌లు

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్:**

కోవెలకుంట్ల పట్టణంతో పాటు గ్రామాలలో విచ్చలవిడిగా బెల్ట్‌షాపులు నిర్వహిస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. మద్యం షాపులో దొరకాల్సిన మద్యం బాటిళ్లను రూ.10 నుంచి రూ.20వరకు వెచ్చించి అక్రమంగా కొనుగోలు చేసి బెల్ట్‌షాప్ నిర్వాహకులు ఒక్కొక్క క్వార్టర్ బాటిల్‌పై రూ.60 నుంచి రూ.70వరకు అదనంగా వసూలు చేస్తూ మందుబాబుబాబుల జేబులను ఖాళీ చేస్తున్నారు. కోవెలకుంట్ల పట్టణంలోని 5,6 బెల్ట్ షాపులు నిర్వహిస్తుండగా గ్రామాలలో 1 నుంచి 2 షాపులు నిర్వహిస్తున్నా సంబంధిత అధికారులు చూసి చూడకుండా వ్యవహరిస్తుండడంతో మండలంలో బెల్ట్‌షాపులతో పాటు నాటుసారా వ్యాపారం కూడా విచ్చలవిడిగా సాగుతోంది. నామమాత్రపు దాడులు చేసి కేసులు నమోదు చేసి చేతులు దులుపుతుండడంతో బెల్ట్‌షాప్ వ్యాపారులు వ్యాపారాన్ని మరింత దూకుడు పెంచి చేయడం పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ మద్యం దుకాణాలలో దొరకని మందును కూడా బెల్ట్‌షాపులో దొరుకుతుండడంతో మందుబాబుల జేబులకు చిల్లుపడుతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని బెల్ట్‌షాపులపై దాడులు నిర్వహించి వ్యాపారాన్ని నిర్మూలించాలని పలువురు కోరుతున్నారు.

# గ్రామాలలో విజృంభిస్తున్న అంటువ్యాధులు

**కోవెలకుంట్ల,మేజర్‌న్యూస్:** గ్రామాలలోవర్షాలతో అంటువ్యాధులు విజృంభిస్తుండడంతో ప్రజలు హడలిపోతున్నారు. దోమలు వ్యాప్తి చెంది మండలంలోని చౌదరదిన్నె గ్రామంలో ఒక బాలుడు డెంగ్యూ వ్యాధి సోకి మరణించిన సంఘటన జరిగింది. అలాగే కోవెలకుంట్ల పట్టణంతో పాటు ఆయా గ్రామాలలో విష జ్వరాలతో ప్రజలు విలవిలలాడుతున్నారు. పారిశుద్ధ్యం లోపించడంతో మురుగునీరుకు తోడు వర్షపు నీరు తోడుకావడంతో గ్రామాల్లో దోమలు మరింత వ్యాప్తిచెంది విష జ్వరాలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. వీటిపై సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం పట్ల గ్రామాలలోని ప్రజలు అంటురోగాల భారిన పడి విలవిలలాడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడంతో పాటు పారిశుద్ధ్య నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఎంపిఇఓ సావిత్రిబాయి కుటుంబాన్ని ఆదుకోవాలి



మృతి చెందిన ఎంపిఇఓ(ఫైల్‌ఫోటో)

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** వ్యవసాయ శాఖలో ఎంపిఇఓగా విధులు నిర్వహిస్తు మృతి చెందిన సావిత్రిబాయి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఎంపిఇఓ యూనియన్ నాయకులు కోరారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉంటూ గుండెనొప్పి రావడంతో శనివారం మృతి చెందడం జరిగిందని అన్నారు. వ్యవసాయ శాఖలో పనిచేస్తు చాలి చాలనీ జీతంతో జీవనం గడుపుతూ ఉద్యోగ భద్రత లేక ఎంపిఇఓలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇలా ఎంపిఇఓలు అనుకోని పరిస్థితులు ఎదురై మృతి చెందితే ఆ కుటుంబం రోడ్డున పడాల్సిన దుస్థితి ఉందని అన్నారు. ఎంపిఇఓ సావిత్రిబాయి మృతి చెందడంతో ఆ కుటుంబ పోషణ కష్టతరంగా మారిందన్నారు. ఆమె మృతి బాధకరమని సంతాపాన్ని తెలియజేశారు. సావిత్రిబాయి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈవిషయాన్ని ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్ళి సహాయం అందిలా చేస్తామని అన్నారు.

# విద్యుత్ షాకుకు గురై రైతు మృతి

**- పొలానికి నీరు పెట్టడానికి వెళుతూ చోటు చేసుకున్న ఘటన**

**బండిఆత్మకూరు రూరల్, మేజర్‌న్యూస్ :** వర్షాలూ కురుస్తుండడంతో పాటు ఖరీఫ్ సీజన్‌కు పొలాలను సిద్ధం చేసుకోవడానికి నీరు పెట్టడానికి వెళుతూ విద్యుత్ షాకుకు గురై వ్యక్తి మృతి చెందిన సంఘటన ఈర్నపాడు గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలులోకి వెళితే స్థానికులు తెలిపిన సమాచారం మేరకు ఈర్నపాడు గ్రామానికి చెందిన వరద మౌలాలి(30) తన పొలానికి నీరు పెట్టాలని ఆదివారం సాయంత్రం పొలం దగ్గర ఉన్న మోటర్ ఆన్ చేయడానికి వెళ్ళాడు. ఈ సమయంలో విద్యుత్ షాకుకు గురై తీవ్రంగా గాయపడ్డాడు. కుటుంబ సభ్యులు హుటాహుటిన నంద్యాల ప్రభుత్వా ఆసుపత్రికి తీసుకెళ్ళగా అక్కడ చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.



మృతుడు వరద మౌలాలి

## ఆకతాయిలపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు

**బీవీఆర్ ఎస్టేట్ లో పోలీసుల నిఘా ఉంచుతామన్న త్రీ టౌన్ సీఐ నరసింహరాజులు**

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** మద్యం సేవించి కాలనీ రోడ్లపై ఇష్టానుసారంగా తిరుగుతూ అడ్డొచ్చిన వారిని దూషిస్తూ హల్‌చల్ చేస్తున్న యువకుల నుంచి తమకు రక్షణ కల్పించాలని కోరుతూ ఎమ్మిగనూరు జాతీయ రోడ్డులో ఉన్న స్థానిక బీవీఆర్ ఎస్టేట్ కాలనీవాసులు ఆదివారం త్రీ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదేపనిగా కొంతమంది యువకులు సెలవు దినాలలో ముఖ్యంగా సాయంత్రం, రాత్రి వేళల్లో మందు పార్టీలు, బర్త్ డే పార్టీల పేరుతో మితిమీరిన వేగంతో వాహనాలను నడుపుతూ కాలనీవాసులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. స్థానికులకు ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించినవారిపై కఠినచర్యలు తీసుకుంటామని త్రీటౌన్ సీఐ నరసింహరాజులు హెచ్చరించారు. కాలనీవాసుల ఫిర్యాదు మేరకు బీవీఆర్ ఎస్టేట్ కాలనీలో పెట్రోలింగ్ వాహనం తిప్పుతామని,అలాగే బీట్‌కానిస్టేబుళ్లను సైతం అందుబాటులోఉంచుతామని వెల్లడించారు.

సూర్య



# 25న బాబా ఫరీద్ దర్గాలో రక్తదాన శిబిరం

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :**



మాట్లాడుతున్న నూర్ బాబా సాహెబ్

ఈనెల 25వ తేదీ ( గురువారం ) మండల పరిధిలోని సిరాలదొడ్డి గ్రామ సమీపంలో వెలిసిన శ్రీశ్రీ సయ్యద్ బాబా ఫరీద్ స్వామి జయంతి సందర్భంగా దర్గా ఆవరణంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు దర్గా పీఠాధిపతి సయ్యద్ సర్ఫరాజ్ బాబా సాహెబ్, దర్గా నిర్వాహకులు సయ్యద్ నూర్ బాబాసాహెబ్, సయ్యద్ ఖాదర్ బాబా సాహెబ్ లు తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో అందరూ పాల్గొనాలని వారు కోరారు.

# టీడీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో పాల్గొన్న మంత్రి బి.సి



సమావేశంలో పాల్గొన్న మంత్రి బి.సి

**బనగానపల్లెమేజర్,న్యూస్:** ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్ష తన తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ సమావేశం ఉండవల్లి నివాసంలో నిర్వహించారు. ఎంపీలతోపాటు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి, సహచర మంత్రులు హాజరయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన ప్రాజెక్టులకు కేంద్రం నుంచి రావలసిన నిధులు, పథకాలు సాధించడంలో ఎంపీలు కీలకంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వంలో ఆయా శాఖల వ్యవహారాలపై కేంద్ర మంత్రులు కేంద్ర మంత్రిత్వశాఖలతో సంప్రదింపులు జరిపే బాధ్యతను ఎంపీలకు అప్పగించారు.

# ఆధ్యాత్మిక మార్గంతోనే శాంతియుత జీవనం



గీతాపారాయణం చేస్తున్న భక్తులు

**ఉయ్యాలవాడమేజర్,న్యూస్:** నేటి మానవుడు ఆధ్యాత్మిక మార్గంలో పయనించడం ద్వారానే శాంతియుత జీవనాన్ని కొనసాగించవచ్చు అని ఉయ్యాలవాడ వేణుగోపాల స్వామి ఆశ్రమం నిర్వాహకులు మహానందిస్వామి పేర్కొన్నారు. ఆశ్రమంలో వ్యాసపౌర్ణమి వేడుకలను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అవధూత సుబ్బారెడ్డి స్వామి, భగవాన్ శ్రీకృష్ణ స్వామికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 18 అధ్యాయాల సామూహిక గీతాపారాయణం, కుంకుమార్చన నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ వ్యాస మహర్షి జయంతిని గురుపౌర్ణ మిగా జరుపుకుంటామన్నారు. పూజ్యుడైన వ్యాసుడు తపశక్తితో మహా ఋషిగా మారాడని అన్నారు. అవధూత స్వామికి గురువులైన వేదాంతం రామన్న దగ్గర గురుబోధ స్వీకరించాడన్నారు. నేర్చుకున్న ధర్మాన్ని జీవితం ఆచరణలో పెట్టాలన్నారు. నేటి నుండి ఆశ్రమంలో కార్తీక పౌర్ణమి వరకు చాతుర్ మాత దీక్ష పాటిస్తున్నామన్నారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సాయిబాబా ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**కల్లూరు, మేజర్‌న్యూస్:**



పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి

నగరంలోని బిక్యాంపులో ఉన్న శంకరమందిరం సాయిబాబా ఆలయం లో గురుపూర్ణిమ సందర్భంగా పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయిబాబాను దర్శించుకొని పూజలు నిర్వహించారు. భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.

# ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** మండలవ్యాప్తంగా గురుపౌర్ణమి వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా చాగలమర్రి పట్టణంలోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే సాయిబాబా మందిరానికి భక్తులు పోటెత్తారు. సాయిబాబాకు ప్రత్యేక పూజలు జలం,పాలాభిషేకాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వేదపండితులు కైప నరసింహశాస్త్రి ఆధ్వర్యంలో మహిళలచేశిరిడిసాయిసత్యవ్రతంనిర్వహించారు.భక్తులకు అన్నదానకార్యక్రమం నిర్వహించారు.



# శాఖాంభరి అలంకారంలో దర్శనమిచ్చిన శ్రీ కామేశ్వరి అమ్మవారు

**– ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు**



కామేశ్వరీ అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**మహానంది, మేజర్‌న్యూస్:** మహానంది పుణ్యక్షేత్రంలో శ్రీ కామేశ్వరి అమ్మవారు శాఖాంబరి అమ్మవారు అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆదివారం గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని మూల విరాట్‌లైన శ్రీ కామేశ్వరీ సమేత మహానందీశ్వర స్వామివార్లకు విశేషద్రవ్య అభిషేకార్చనలు నిర్వహించారు. అనంతరం నేటి ఉభయ దాతలు అయిన లక్కబోయిన ప్రసాద్, ఆదిలక్ష్మమ్మ దంపతులచే, ఆలయ ఈఓ నల్లకాల్వ శ్రీనివాసరెడ్డిలచే వేదపండితులు ర విశంక ర అవ ధాని, నాగేశ్వర శర్మ, ఆంజనేయ శర్మల వేదమంత్రాలతో అమ్మవారి ఆలయంలో ఆషాఢమాస పౌర్ణమిని పురస్కరించుకొని గణపతి పూజ, పుణ్యాహవాచనం, వివిధ రకాల కూరగాయలతో శాఖ పూజలను నిర్వహించారు. అనంతరం అమ్మవారిని శాఖాంబరిగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. వేలాదిమంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఏఈఓలు మధు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# భారత క్రీడాకారులు పతకాలే లక్ష్యంగా ముందుకు సాగాలి




ర్యాలీని ప్రారంభిస్తున్న కేఈ ప్రభాకర్



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** ప్యారిస్‌లో ఈ నెల 26వతేదీ నుంచి ప్రారంభం కానున్న ఒలంపిక్స్ క్రీడల్లో మన దేశ క్రీడాకారులతోపాటు మన రాష్ట్ర ఆటగాళ్లు కూడా పతకాలే లక్ష్యంగా ముందుకు సాగాలని జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ చైర్మన్, మాజీ మంత్రి కేఈ ప్రభాకర్ పిలుపునిచ్చారు. జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఔట్‌డోర్ స్టేడియం నుంచి కొండారెడ్డిబురుజు వరకు ఒలంపిక్స్‌లో భారత క్రీడాకారులు పతకాలు సాధించాలని ఆకాంక్షిస్తూ ర్యాలీ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కేఈ ప్రభాకర్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీలో సుమారుగా 400మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేఈ ప్రభాకర్ మాట్లాడుతూ మనదేశం నుంచి పాల్గొంటున్న క్రీడాకారులు ప్యారిస్‌లో జరిగే ఒలంపిక్స్ క్రీడల్లో గెలిచి పతకాలు సాధించాలన్నారు. జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు జగదీష్‌కుమార్,సీఈవో విజయ్ కుమార్, కార్యదర్శి శ్రీనివాసులు, నిర్వహణ కార్య దర్శిసునిల్, జాతీయ యోగా సంఘం సభ్యులు శ్రీధర్‌రెడ్డి, రాష్ట్ర యోగా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అవినాష్‌శెట్టి, జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి రుద్రారెడ్డి, ఉషు అసోసియేషన్ కార్యదర్శి శ్రీనివాసులు, తైక్వాండో మాస్టర్ సతీష్, కరాటే మాస్టర్ ఆరిఫ్ పాల్గొన్నారు.

# సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలు



సాయిబాబాను దర్శించుకుంటున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలోని ఎం వీ నగరంలో కొలువుదీరిన శ్రీ షిరిడి సాయిబాబాకు గురుపౌర్ణమి సందర్భంగా వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అర్చకులు సాయిబాబా స్వామికిఅభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా తెప్పించిన పూలమాలలతో అలంకరించి పూజలు నిర్వహించారు. ఆళ్లగడ్డ పట్టణం నుండే కాక వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి శిరిడి సాయిబాబా దర్శించుకున్నారు.

**సాయిబాబాను దర్శించుకున్న ఎమ్మెల్యే :** ఆళ్లగడ్డ పట్టణంలోని శిరిడి సాయిబాబాను గురుపౌర్ణమి సందర్భంగా ఆదివారం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ దర్శించుకున్నారు.ఆలయ అర్చకులు ఆమె రాక సందర్భంగా ఆలయం మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయంలో కొలువుదీరిన శ్రీ షిరిడి సాయినాధుని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగ ణంలో అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# వ్యాపారాలు చేసుకోవడానికి ఆదోని అనువైన ప్రాంతం

- వ్యాపారాలు వస్తే అభివృద్ధితో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయి
- ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి వెల్లడి
- ప్రశాంతమైన ఆదోనిలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని పిలుపు

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** రాయలసీమ జిల్లాల్లోనే వ్యాపారాలు చేసుకోవడానికి ఆదోని ఎంతో అనువైన ప్రాంతం అని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి అన్నారు. ఆదివారం ఎమ్మిగనూరు బైపాస్ రోడ్డు, శ్రీ బసవేశ్వర సర్కిల్లో నూతనంగా వినాయక్ గ్రానైట్స్ అండ్ మార్బుల్స్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ.. గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఇతర రాష్ట్రాలకు చెందినవారు ఎవ్వరూ కూడా ఆదోనిలో వ్యాపారాలు చేసుకోకూడదని అప్పటి ఎమ్మెల్యే బయట వ్యాపారస్తులకు వార్నింగ్ ఇచ్చి గెంటేసినట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. ముందుముందు మన ఆదోనికి మంచి రోజులు రానున్నట్లు తెలిపారు. అయితే రాజస్థాన్ వాసి అశోక్, రామచంద్రారెడ్డి, శ్రీకర్ రెడ్డిలు 'వినాయక్ గ్రానైట్స్ అండ్ మార్బుల్స్' పేరు మీద ఈరోజున ఆదోనిలో వ్యాపారాన్ని ప్రారంభించడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు. వీరి ఈ వ్యాపారంతో ఓ 20 మందికి ఉద్యోగాలు వస్తాయని, అలాగే పన్నుల రూపంలో ప్రభుత్వానికి కొంత ఆదాయం కూడా సమకూరుతుందని ఎమ్మెల్యే వివరించారు. అంతేకాకుండా వ్యాపార పోటీతత్వం వల్ల తక్కువ ధరలకే ఇక్కడి వినియోగదారులకు అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు. ఆదోనిలో పరిశ్రమల ఏర్పాటు అలాగే మరిన్ని వ్యాపారాలు జరిగితేనే మన ఆదోని అభివృద్ధితో పాటు ఎంతోమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని వ్యాఖ్యానించారు.తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఆదోని ఆహ్లాదకర, ప్రశాంత వాతావరణానికి అత్యంత ప్రాధాన్యత కల్పించినట్లు స్పష్టం చేశారు. మన ఆదోనిలో వ్యాపారాలు చేసే వ్యక్తులకు ఎటువంటి అవరోధాలు, అడ్డంకులు రాకుండా తాను చూసుకుంటానని,వ్యాపారస్తులకు అన్నివేళలా అండగా నిలబడతానని పెట్టుబడులు పెట్టే వారికి ఎమ్మెల్యే పార్థసారథి భరోసా కల్పించారు. ఆదోనిలో మరిన్ని పెట్టుబడులు పెట్టేందుకు, పరిశ్రమలను స్థాపించేందుకు ముందుకు రావాలని ఈ సందర్భంగా వ్యాపారస్తులకు ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా బీజేపీ అధ్యక్షుడు కునిగిరి నీలకంఠ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వినాయక్ గ్రానైట్స్ ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి

# ముగిసిన కర్నూలు జిల్లా స్థాయి యోగా పోటీలు



ప్రశంసపత్రాలు అందజేస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** కర్నూలు జిల్లా యోగా సంఘం ఆధ్వర్యంలో రెండురోజులపాటు నిర్వహించిన జిల్లా స్థాయి యోగా పోటీలు ఆదివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఔట్‌డోర్ స్టేడియం లోని యోగా హాల్‌లో ఏర్పాటు చేసిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి కపిల్‌చిట్ ఫండ్స్ జిల్లా మేనేజరన్ శ్రీకాంత్, రాష్ట్ర యోగా సంఘం ప్రధాన కార్యదర్శి అవినాష్‌శెట్టి, అంతర్జాతీయ యోగా క్రీడాకారులు శేషఫణి, జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ రుద్రారెడ్డిలు హాజరై గెలుపొందిన క్రీడాకారులకు వ్యక్తిగత బహుమతులతోపాటు ప్రశంసపత్రాలు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సెప్టెంబర్ మొదటి వారంలో విశాఖపట్నంలో జరిగే 49వ రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా క్రీడాకారులు ప్రతిభ కనబరచి పతకాల తో తిరిగి రావాలన్నారు. జిల్లా యోగా సంఘం సభ్యులు మునిస్వామి, అంకన్న, శశిధర్, మహేష్, కేశవ, రమణమూర్తి పాల్గొన్నారు.

**విజేతలు వీరే:** ఆయా విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో విజేతలుగా రేహ, వినూత్న, శ్రీలౌక్య, అయుష, తను, సాత్విక్, మునేశ్వర్, తనూష్, పునిత్‌సాయి, మనుశ్రీ, క్రిష్ణప్రియ, హరిప్రియ, భూమిక, సాకేత్, సాయిచరణ్, సాద్, యశ్వంత్, అస్మిత, శ్యామల, ఫరీదావేగం, నందు, లిఖిత్, శ్రీమాన్ వాల్మీకి, హేమంత్‌రెడ్డి, పార్ధసారధి, సుస్మిత, ముబీనా, మనస్విని, స్నేహ, విష్ణుతేజ, మొయిన్, హేమంత్‌రెడ్డి, హేమంత్, తస్లీమా, పల్లవి, శృతి, అనిరుధ్, ఐశ్వర్య, తబస్సు, ధనధీరజ్ పాల్గొన్నారు.

# సంపూర్ణ ఆరోగ్యానికి యోగ సాధన అవసరం

**- నంద్యాల జిల్లా యోగా సంఘం చైర్మన్ ఆవుల విజయభాస్కర్ రెడ్డి**



**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** ప్రతి మానవుడు ఆరోగ్యంగా జీవించాలంటే ప్రతి రోజు యోగా సాధన చేయాలని నంద్యాల జిల్లా యోగా సంఘం చైర్మన్ ఆవుల విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆదివారం పట్టణంలోని ఆవుల పుల్ల రెడ్డి సేవా సమితి యోగ హాల్ నందు నంద్యాల జిల్లా స్థాయి యోగ ఎంపిక పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల జిల్లా యోగా సంఘం చైర్మన్ ఆవుల విజయభాస్కర్ రెడ్డి, రాష్ట్ర యోగ సంఘం కార్యదర్శి అవినాష్ శెట్టి హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ దైనందిక జీవితంలో విద్యార్థులు యోగాను ఒక భాగంగా చేసుకుంటే మంచి భవిష్యత్తు తో పాటు సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందన్నారు. సెప్టెంబర్ మొదటి వారం లో విశాఖపట్నంలో జరిగే 49వ రాష్ట్రస్థాయి యోగ పోటీల్లో జిల్లా క్రీడాకారులు పాల్గొని పథకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా యోగా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బాలకృష్ణ, హనుమంత రెడ్డి లు పాల్గొన్నారు. సాయంకాలం గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ పోటీలకు జిల్లా నంద్యాల జిల్లా వ్యాప్తంగా 300 మందికి పైగా క్రీడాకారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీధర్, శ్రీనివాసరెడ్డి, ఈప్పా వెంకటేశ్వర్లు, ప్రతాప్, దాదా పీర్, దేవేంద్ర, నాగేంద్ర, బాబు, విజయ్ కుమార్ మునిస్వామి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



సాయినాధుని దర్శించుకున్న ఎమ్మెల్యే గిత్త జయసూర్య.

**పాములపాడు, మేజర్ న్యూస్ :** మండలంలోని జూటూరు గ్రామశివారులో గల శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో పీఠాధిపతి శ్రీ రామానంద స్వామి ఆధ్వర్యంలో గురు పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం నందికొట్కూరు నియోజకవర్గం ఎమ్మెల్యే గీతా జై సూర్య సాయిబాబాను దర్శించుకున్నారు. పీఠాధిపతి శ్రీ రామానంద స్వామి సాదరణంగా ఆహ్వానం పలికారు. దర్శనం అనంతరం ఎమ్మెల్యేకు పూలమాలలో శాలువాలతో సత్కరించారు. ఎమ్మెల్యే శ్రీరామానందస్వామి ఆశీస్సులు తీసుకున్నారు. గురు పౌర్ణమి సందర్భంగా శ్రీ షిరిడి సాయిబాబాను వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. సాయిబాబాను దర్శించుకునేందుకు చుట్టుపక్కల గ్రామాల నుండి వేలాదిగా ప్రజలు తరలివచ్చి బాబాను దర్శించుకుని తరించారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# ఇంటర్ స్టేట్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో డోన్ విద్యార్థుల ప్రతిభ



పతకాలు సాధించిన విద్యార్థులతో ముఖ్య అతిధులు, కరాటే మాస్టర్ రమణ

**డోన్, మేజర్‌న్యూస్‌:** కర్నూలు నగరంలోని ఎస్‌ఎల్‌ఎస్‌ఎల్‌ఎన్ గార్డెన్స్ నందు ఆదివారం జరిగిన మొదటి ఇంటర్‌స్టేట్ కరాటు ఛాంపియన్‌షిప్ పోటీల్లో డోన్ పట్టణానికి చెందిన రామ్స్ స్కూల్ ఆఫ్ కరాటే విద్యార్థులు ప్రతిభను చాటి పతకాలను సాధించారు. ఈ సందర్భంగా కరాటే మాస్టర్ రమణ మాట్లాడుతూ కటా విభాగంలో జైదీక్షిత్ (బంగారు), భానుప్రకాష్ (సిల్వర్), చరణ్‌తేజ, సుజీత్, అశ్వద్, అనికేత్, మనోజ్ఞలు (బ్రోంజ్), కుమితి విభాగంలో రాజేష్(బంగారు), అభిరామ్, మనోజ్ఞలు (బ్రోంజ్) పతకాలను సాధించారు. అనంతరం పతకాలు సాధించిన విద్యార్థులను, మంచి శిక్షణ ఇచ్చిన కరాటే మాస్టర్‌రమణను పతకాలు, ప్రశంసపత్రాలతో ముఖ్య అతిధులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీమ్ మేనేజర్ బాబా పాల్గొన్నారు.

# ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్‌:** గురుపౌర్ణమీని పురస్కరించుకొని ఆదివారం వెల్దుర్తి శ్రీసాయిబాబా ఆలయంలో భక్తులు ఘనంగా గురుపౌర్ణమీని వేడుకలను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు ఆలయానికి చేరుకొని, ప్రత్యేక పూజలు చేసి, స్వామి వారిని దర్శించుకొని, వారి మొక్కులను తీర్చుకున్నారు. తెల్లవారుజాము నుండే భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీసాయినాధుని దర్శించుకునేందుకు తరలివచ్చారు. అనంతరం భక్తులకు సాయిబాబా భక్తులు గోల్డ్‌షాపు శేషు, ఫర్టిలైజర్ రాముడులు ప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.



# వైభవంగా గురుపౌర్ణమి వేడుకలు



పూజలందుకుంటున్న షిర్డీసాయిబాబా

**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** బనగానపల్లెమేజర్,న్యూస్‌: గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని బనగానపల్లె ఎస్.ఆర్.బి.సి కాలనీలో ఉన్న శ్రీ షిర్డీసాయిబాబా ఆశ్రమం నందు 5:15నిముషాలకు కాగడ హారతితో స్వామి వారికి పూజలనున నిర్వహించారు. మధ్యాహ్నం 12గంటలకు మధ్యాహ్న హారతి, స్వామి వారి పల్లకిసేవ, సత్‌సంగం, సాయినామ సంకీర్తన, తదితర కార్యక్రమాలను నిర్వహించడంతోపాటు బాబా వారికి భక్తిశ్రద్ధలతోభక్తులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. వచ్చిన భక్తులకు ఎం. శ్రీనివాసులు వారి సతీమణి ప్రమీళాదేవి శంకర్ రెడ్డి వారి సతీమణి వెంకటలక్ష్మమ్మలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు షిర్డీసాయి సేవా మందిరం అద్యక్షుడు శ్రీరామ వెంకటసుబ్రమణ్యం అలాగే యాగంటిపల్లె రహదారిలో గల బాబా ఆశ్రమంలో ఉదయం నుండే వేద మంత్రోచ్ఛర నడుమ బాబా వారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయంలో మహిళలు సాయి వ్రతాన్ని నిరహించారు. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేశారు. మండల పరిధిలోని ఎర్రగుడి, కైప, ఇల్లూరుకొత్తపేట, తదితరగ్రామాల్లోగురుపౌర్ణమివేడుకలనుఘనంగా నిర్వహించుకున్నారు.

# మెడికల్ క్యాంపుకువిశేష స్పందన



మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్న దృశ్యం

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** నగరంలోని బుధవారపేటలో ఫ్యామిలీ అడాప్షన్ కార్యక్రమం కింద కర్నూలు మెడికల్ కళాశాల విద్యార్థులు హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపును ప్రొఫెసర్ డాక్టర్లు సుధాకుమారి, సింధియాశుభప్రదలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తమకు కేటాయించని గృహ సందర్శనలకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకొని రావడం జరిగిందన్నారు. ప్రజలకు బీపీ, షుగర్, రక్తహీనత పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఉచితంగా మందులు అందజేశారు.

# ప్రతి కార్యకర్తకు జనసేన అండగా నిలుస్తుంది

**డోన్ నియోజకవర్గ జనసేన సమన్వయకర్త గడ్డం బ్రహ్మం**



మృతుడి భార్యకు చెక్కు అందిస్తున్న నాగబాబు

**డోన్, మేజర్‌న్యూస్‌:** జనసేన పార్టీ స్థాపించిన నాటి నుండి నేటి వరకు పార్టీ కొరకు, పార్టీ వ్యవస్థాపకుడు డిప్యూటి సిఎం కొణిదెల పవన్‌కళ్యాణ్‌కు అండగా నిలిచిన ప్రతి ఒక్క జనసేన కార్యకర్తకు, నాయకుడికి జనసేన పార్టీ భరోసానిచ్చి, అండగా నిలుస్తుందని డోన్ నియోజకవర్గ జనసేన సమన్వయకర్త గడ్డం బ్రహ్మం అన్నారు. మండల పరిధిలోని కొత్తకోట గ్రామానికి చెందిన క్రియాశీలక సభ్యుడు సింగనపల్లి శివ గత కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు మృతి చెందడం జరిగింది. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి జనసేన ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు చేతుల మీదుగా ఆదివారం మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయంలో రూ.5లక్షల చెక్కును ఉమ్మడి కర్నూలు జిల్లా జనసేన కోఆర్డినేటర్ చింత సురేష్‌బాబు, డోన్ నియోజకవర్గ జనసేన సమన్వయకర్త గడ్డం బ్రహ్మంల ఆధ్వర్యంలో అందజేశారు.

# మెదడును పదిలంగా కాపాడుకుందాం

**– కిమ్స్ హాస్పిటల్ కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్ డాక్టర్ చల్లేపల్లె బాబురావు**



డాక్టర్ చల్లేపల్లె బాబురావు

**కర్నూలు సిటీ, మేజర్‌న్యూస్:**

మెదడును పదిలంగా కాపాడుకుందామని కర్నూలు కిమ్స్‌హాస్పిటల్ కన్సల్టెట్ న్యూరాలజిస్ట్ డాక్టర్ చల్లేపల్లె బాబురావు అన్నారు. జూలై 22న అంతర్జాతీయ మెదడు దినోత్సవం సందర్భంగా ఆయన ఆదివారం మాట్లాడారు. 2021 గ్లోబల్ బర్డెన్‌ఆఫ్ డీసీజ్ స్టడీ ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 3.4బిలియన్ ప్రజలు న్యూరాలజీ జబ్బులతో బాధపడుతున్నారన్నారు. 11.1మిలియన్ ప్రజలు చనిపోతున్నారన్నారు. కొన్ని న్యూరాలజీ జబ్బులను పూర్తిగా నయం చేసే చికిత్సలు అందుబాటులో లేవ్నారు. అందుకే ఇలాంటి జబ్బులను ప్రాథమిక దశలోనే గుర్తించడానికి అవసరమైన అవగాహన కల్పించడం తప్పనిసరి అన్నారు. బ్రెయిన్ స్ట్రోక్ అత్యంత ప్రమాదకరమన్నారు. దీని వల్ల ఎంతోమంది చనిపోతున్నారన్నారు. యువత స్మోకింగ్, ఆల్కహాల్ డ్రింకింగ్ వంటి అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. దీని వల్ల మధుమేహం, రక్తపోటు, ఊబకాయం, గుండెజబ్బులు వస్తాయన్నారు. పక్షవాతంలో ఆరురకాలు ఉన్నాయన్నారు. వాటిపై ప్రజలు అవగాహన పెంచుకోవాలన్నారు. ఆరోగ్యకరమైన ఆహారం, వ్యాయమం చేయడం తప్పనిసరి అన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందన్నారు.

# భారతదేశ ఆర్థిక వ్యవస్థ

## APPSC గ్రూప్-1, 2 JL, DL

**1. డియర్ మని అంటే ఏమిటి?**
ఎ. ఉత్పత్తి పెంచడం
బి. ద్రవ్యోల్బణం కంట్రోల్ చేయడం
సి. దిగుమతులు తగ్గించడం
డి. ఎగుమతులు తగ్గించడం.

**2. క్రింది అంశాలను జత పరచండి**
స్టీలు ప్లాంటు — సహాయం చేసిన దేశం
1. బొకారో — ఎ. రష్యా
2. బిలాయ్ — బి. ఇంగ్లాండ్
3. దుర్గాపూర్ — సి. జర్మనీ
4. రూర్కెలా — డి. ఫ్రాన్స్
ఎ. 1-ఎ, 2-ఎ, 3-బి, 4-సి
బి. 1-బి, 2-ఎ, 3-సి, 4-సి
సి. 1-సి, 2-బి, 3-ఎ, 4-సి
డి. 1-సి, 2-బి, 3-ఎ, 4-డి

**3. బ్యాంకు రేటు అంటే ఏమిటి?**
ఎ. బ్యాంకుకు ఖాతాదారు నుండి వసూలు చేయు వడ్డీరేటు
బి. ప్రభుత్వ బ్యాంకుల నుండి వసూలు చేయు వడ్డీరేటు
సి. ఒక బ్యాంకు మరొక బ్యాంకు నుండి వసూలు చేసే వడ్డీరేటు
డి. రిజర్వుబ్యాంకు వాణిజ్య బ్యాంకుల నుండి వసూలు చేసే వడ్డీ రేటు

**4. హెూం చార్జీలు అంటే ఏమిటి?**
ఎ. గృహానికి సంబంధించిన అద్దెలు
బి. తూర్పు ఇండియా కంపెనీకి చెల్లించే బాకీలు
సి. తూర్పు ఇండియా కంపెనీ, ఇంగ్లాండులోని భారతదేశ వ్యవహారాలు చూసే ఉద్యోగుల జీతభత్యాలు, పెన్షన్స్
డి. బ్రిటీష్ వారి విదేశీ వ్యాపార ఎగుమతుల విలువ

**5. స్వేచ్ఛా వ్యాపార విధానం అంటే ఏమిటి?**
ఎ. స్వేచ్ఛగా జాతీయ వర్తకం
బి. స్వేచ్ఛగా ఎగుమతి దిగుమతులు
సి. పరిశ్రమలపై ఆంక్షలు విధించకపోవటం
డి. ఏదీకాదు

**6. అంత్యోదయ అన్నయోజన గురించి నిజం కానిది ఏది?**
ఎ. 3 రూపాయలకు కిలో బియ్యం
బి. దారిద్ర్య రేఖకు కిందవున్న ప్రజలందరికీ ఉద్దేసించిన పథకం
సి. నిరుపేదలకు ఉద్దేశించిన పథకం
డి. ప్రతినెల 35 కిలోల ఆహారధాన్యాలను ఇస్తారు.

**7. ప్రచ్ఛన్న నిరుద్యోగిత అంటే ఏమిటి?**
ఎ. పనిలేని వ్యక్తులు
బి. పనిచేయడం ఇష్టం లేని వ్యక్తులు
సి. కొద్దిమందితో అయ్యేపనికి ఎక్కువమందిని నియమించడం
డి.60 సంవత్సరాల వయస్సు పైబడిన నిరుద్యోగులు

**8. క్రింది వాటిని జతపరచండి.**
ఎ. జనాభా విభాజక సంవత్సరం — 1. 1950
బి. పారిశ్రామిక విధానం ఏర్పాటు — 2. 1921
సి. ప్లానింగ్ కమిషన్ ఏర్పాటు — 3. 1969
డి. 14 బ్యాంకులను జాతీయం చేసింది — 4. 1956
ఎ. ఎ-1, బి-2, సి-4, డి-3
బి. ఎ-2, బి-4, సి-1, డి-3
సి. ఎ-4, బి-2, సి-3, డి-1
డి. ఎ-4, బి-3, సి-2, డి-1

**9. క్రింది వాటిని క్రమంగా జతపరచండి.**
అబ్రివేషన్ — చేయుపని
ఎ. సిఎఆర్టి — 1. చిన్న పరిశ్రమలు
బి. ఐసిఐసిఐ — 2. వ్యవసాయరంగం
సి. ఎన్ఏఎఫ్ఇడి — 3. గ్రామీణ సాంకేతిక ప్రగతి
డి. ఎన్యస్ఐసి — 4. ఫైనాన్షియల్ సంస్థలు
ఎ. ఎ-3, బి-4, సి-2, డి-1
బి. ఎ-1, బి-2, సి-4, డి-3
సి. ఎ-4, బి-3, సి-1, డి-2
డి. ఎ-1, బి-3, సి-4, డి-2

**10. క్రింది వాటిని జతపరచండి :**
బ్యాంకులు — స్థాపించిన సంవత్సరం
1. ఆర్బిఐ — ఎ. 1982
2. నాబార్డ్ — బి. 1935
3. ఆర్ & బి — సి. 1964
4. యుటిఐ — డి. 1975
5. యల్ఐసి — ఇ. 1956
ఎ. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి, 5-ఇ
బి. 1-బి, 2-ఎ, 3-డి, 4-సి, 5-సి
సి. 1-సి, 2-బి, 3-ఎ, 4-డి, 5-సి
డి. 1-డి, 2-సి, 3-బి, 4-డి, 5-సి

**11. 2003 డిసెంబరు 19 నాటికి భారతదేశ విదేశీమారకం నిల్వలు చారిత్రాత్మకంగా అత్యధిక స్థాయిని చేరి 110.48 మిలియన్లు వద్ద నిలిచింది.**




## డియర్ మని అంటే ఏమిటి?

**అయితే 1994-1995 సంవత్సరం ప్రారంభంలో భారతదేశపు విదేశీ మారక ద్రవ్యం ఎంత?**
ఎ. 4834.30 మి. డాలర్లు
బి. 4577.70 మి. డాలర్లు
సి. 6331.20 మి.డాలర్లు
డి. 5648.20 మి.డాలర్లు

**12. క్రిందివాటిని పోల్చండి**
కమిటి — సంబంధించిన అంశం
1. కేల్కర్ కమిటి — ఎ. ఆర్థిక సంస్కరణలు
2. నరసింహం కమిటి — బి. ప్రాంతీయ బ్యాంకులు
3. కె.బసు కమిటి — సి. ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు
4. చంద్రశేఖర్ కమిటి — డి. షేర్ల బదిలీలు
ఎ. 1-బి, 2-ఎ, 3-సి, 4-డి
బి. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
సి. 1-సి, 2-ఎ, 3-డి, 4-బి
డి. ఏదీకాదు

**13. క్రింది వాటిని జతచేయండి :**
పన్నులు — స్థాపించిన సంవత్సరం
1. ఎక్సైజ్ పన్ను — ఎ. 1938
2. అమ్మకం పన్ను — బి. 1894
3. సంపద పన్ను — సి. 1917
4. కార్పోరేషన్ పన్ను — డి. 1957
ఎ. 1-బి, 2-ఎ, 3-డి, 4-సి
బి. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
సి. 1-సి, 2-బి, 3-డి, 4-ఎ
డి. 1-డి, 2-సి, 3-ఎ, 4-బి

**14. క్రింది వాటిని జతపరచండి :**
అంశము — పథకం
1. 55సం. పైబడిన వృద్ధుల కోసం — ఎ. వరిష్ట పించన్ బీమా
2. దారిద్ర్య రేఖకు దిగువున వారు — బి. సార్వజనీన ఆరోగ్యబీమా
3. 6-14 సం. పిల్లలకు ప్రాథమిక విద్య — సి. సర్వశిక్ష అభియాన్
4. ప్రసూతి మరణాలు నివారించుటకు — డి. జనన సురక్ష యోజన
ఎ. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
బి. 1-బి, 2-ఎ, 3-డి, 4-సి
సి. 1-సి, 2-డి, 3-ఎ, 4-బి
డి. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ

**15. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర శాసనసభకు సమర్పించిన ఆర్థిక సర్వే (2003-2004) ప్రకారం క్రిందివాటిలో ఏది నిజం?**
ఎ. భూమి విస్తీర్ణంలో చూస్తే దేశంలో ఆంధ్రప్రదేశ్ 5వ స్థానం, జనాభా ప్రకారం 6వ స్థానం
బి. జనాభా రీత్యా 5వ స్థానం, భూమి విస్తీర్ణం రీత్యా 6వ స్థానం
సి. భూమి విస్తీర్ణం రీత్యా మరియు జనాభా రీత్యా కూడా 5వ స్థానం
డి. భూమి విస్తీర్ణం రీత్యా మరియు జనాభా రీత్యా కూడా 6వ స్థానం

**16. క్రింది వాటిలో అంతర్జాతీయ మంచినీటి సంవత్సరం 2003 లక్ష్యాలు ఏమిటి?**
ఎ. వినియోగదారులలో మంచినీటి కరువు విషయంలో అవగాహన పెంచడం
బి.నిర్ణయాలు తీసుకోవటంలో సామాజిక భాగస్వామ్యం
సి. నీటిని వృథా కాకుండా వినియోగించడం
డి. నీటి నాణ్యత పెంచడం
ఎ. ఎ,బి,సి — బి. బి,సి,డి
సి. సి,డి — డి. పైవన్నీ

**17. క్రింది వాటిని జతపరచి సరైన సమాధానం తెలపండి.**
ప్రణాళిక — సంవత్సరం
ఎ. మొదటి ప్రణాళిక — 1. 1966-69
బి. నిరంతర ప్రణాళిక — 2. 1966-74
సి. వార్షిక ప్రణాళిక — 3. 1951-56
డి. నాలుగవ ప్రణాళిక — 4. 1978-79
ఎ. ఎ-1, బి-2, సి-3, డి-4
బి. ఎ-2, బి-1, సి-4, డి-3
సి. ఎ-3, బి-4, సి-1, డి-2
డి. ఎ-3, బి-2, సి-1, డి-4

**18. క్రింది వాటిని జతపరచండి :**
అంశము — కమిటి
ఎ. గ్రామీణ చిన్నతరహా పరిశ్రమలు — 1.దత్ కమిటి
బి. ప్రత్యక్ష పన్నులు — 2. రాజ్ కమిటి
సి. వ్యవసాయ పన్ను — 3. వాంచు కమిటి
డి. పారిశ్రామిక లైసెన్స్ విధానం — 4. కార్వే కమిటి
ఎ. ఎ-1, బి-2, సి-3, డి-4
బి. ఎ-4, బి-3, సి-2, డి-1
సి. ఎ-1, బి-4, సి-3, డి-2
డి. ఎ-2, బి-3, సి-4, డి-1

**19. క్రింది వాటిని జతచేయండి :**
ఎ. మొదటి ప్రణాళిక — 1. పారిశ్రామికీకరణ పెరుగుదల
బి. రెండవ ప్రణాళిక — 2. సామాజిక అభివృద్ధి
సి. మూడవ ప్రణాళిక — 3. కనీస అవసరాల కార్యక్రమాలు
డి. నాలుగవ ప్రణాళిక — 4. స్వయం సమృద్ధి వృద్ధి స్థిరత్వం
ఇ. ఐదవ ప్రణాళిక — 5. పేదరిక నిర్మూలన
ఎ. ఎ-1, బి-2, సి-3, డి-4, ఇ-5
బి. ఎ-2, బి-1, సి-3, డి-4, ఇ-5
సి. ఎ-2, బి-3, సి-1, డి-4, ఇ-5
డి. ఎ-2, బి-1, సి-4, డి-5, ఇ-3

**20. క్రింది అంశాలను జతపరచండి :**
ఎ. నాఫెడ్ — 1. గ్రామీణ ఉద్యోగ పథకం
బి. నాబార్డ్ — 2. గ్రామీణ స్వయం ఉపాధి పథకం
సి. ట్రైసమ్ — 3. మార్కెటింగ్ సహకార వ్యవసాయం
డి. ఎన్ఆర్ఇపి — 4. గ్రామీణ అభివృద్ధి బ్యాంక్
ఎ. ఎ-4, బి-2, సి-1, డి-3
బి. ఎ-3, బి-4, సి-2, డి-1
సి. ఎ-4, బి-3, సి-1, డి-2
డి. ఎ-3, బి-4, సి-1, డి-2

**21. క్రింది వాటిని జతపరచండి :**
ఎ. మౌలిక పరిశ్రమలు — 1. ఫెర్టిలైజర్
బి. వ్యూహాత్మక కీలక పరిశ్రమలు — 2.పెట్రోలియం
సి. క్లిష్టమైన పరిశ్రమలు — 3. ఆటోమొబైల్
డి. వస్తువుల ఆధారంలో వున్న పరిశ్రమలు — 4. గ్రామీణ అభివృద్ధి బ్యాంక్
ఎ. ఎ-4, బి-2, సి-3, డి-1
బి. ఎ-4, బి-1, సి-2, డి-3
సి. ఎ-1, బి-4, సి-2, డి-3
డి. ఎ-2, బి-4, సి-3, డి-1

**22. క్రింది వాటిని పోల్చండి**
ఎ. వెనుకబడిన భారతదేశ వ్యవసాయం — 1. పంట మార్పిడి
బి. గ్యాంబ్లింగ్ రైన్స్ — 2. అనిశ్చిత వర్షపాతం
సి. పశువుల ఎరువు తక్కువగా ఉండటం — 3. కాలువలు
డి. పెరియార్ విధానం — 4. దక్షిణ భారతదేశం
ఎ. ఎ-1, బి-3, సి-2, డి-4
బి. ఎ-1, బి-3, సి-4, డి-2
సి. ఎ-3, బి-2, సి-1, డి-4
డి. ఎ-2, బి-4, సి-1, డి-3

**23. ఒకదేశం సమతౌల్య వర్తకాన్ని క్రింది అంశాలలో ఏది సూచిస్తుంది?**
ఎ. బ్యాలెన్స్ ఆఫ్ పేమెంట్స్
బి. బ్యాలెన్స్ ఆఫ్ పేమెంట్స్+నికర అదృశ్యాలు
సి. బ్యాలెన్స్ ఆఫ్ పేమెంట్స్ - నికర అదృశ్యాలు
డి. ఎగుమతులు - దిగుమతులు

**24. దంకల్ డ్రాఫ్ట్ దేనికి సంబంధించినది?**
ఎ. న్యూక్లియర్ నాన్ ప్రోలిపిరేషన్
బి. డ్రగ్ ట్రాఫికింగ్
సి. ఇంటర్ నేషనల్ ట్రాఫికింగ్ డి. ప్రపంచీకరణ

**జవాబులు :**
1)బి, 2)ఎ, 3)డి, 4)సి, 5)బి, 6)బి, 7)సి, 8)బి, 9)బి, 10)బి, 11)ఎ, 12)ఎ, 13)ఎ, 14)ఎ, 15)సి, 16)డి, 17)సి, 18)బి, 19)బి, 20)బి, 21)సి, 22)సి, 23)డి, 24)సి



Dr.M.Reddi Ramu,
Associate Proffessor
Viswam Engineering
College, Angallu

సూర్య



# మధుమణి ఉచిత చెవి ముక్కు గొంతు శస్త్ర చికిత్సల శిబిరం ప్రారంభం

**మధుమణి ఆసుపత్రి సేవలు ప్రశంసనీయం: శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి.**



వినికిడి యంత్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తదితరులు

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** పట్టణం లోని మధుమణి నర్సింగ్ హోమ్ ఆధ్వర్యంలో గత 33 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఉచిత శస్త్ర చికిత్సల శిబిర ప్రారంభోత్సవ కార్యక్రమం ఆదివారం మధుమణి నర్సింగ్ హోమ్ సమావేశ భవనంలో జరిగింది. శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వెదుర్ల రామచంద్రరావు, నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకులు భూమా విఖ్యాత్ రెడ్డి గౌరవ అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన జరిగిన సభా కార్యక్రమంలో శిబిర నిర్వాహకులు డాక్టర్ మధుసూదన్‌రావు, డాక్టర్ నాగమణి,డాక్టర్ మణిదీప్ మాట్లాడుతూ వారం రోజులలో యాభై లక్షల విలువ చేసే వందకు పైగా చెవి, ముక్కు,గొంతు శస్త్ర చికిత్సలను పూర్తి ఉచితంగా చేస్తున్నామని, వారం రోజులపాటు ఓపీ సేవలు ఉచితంగా అందించి మందులు కూడా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు . ఈ వారం రోజుల పాటు నిర్వహించే శస్త్ర చికిత్సలను తమతోపాటు దేశంలో పేరెన్నిక గన్న చెవి ముక్కు గొంతు నిపుణులు పాల్గొని చేయడం జరుగుతుందని తెలిపారు.బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ వరుసగా 33 సంవత్సరాల పాటు ఉచిత శస్త్ర చికిత్సల శిబిరం నిర్వహించడం ప్రశంసనీయమన్నారు.డాక్టర్ మధుసూదన రావు నంద్యాలలో కోట్లాది రూపాయల విలువ చేసే అత్యంత ఆధునిక పరికరాలతో నగరాలలోని కార్పొరేట్ స్థాయి వసతులతో ఆసుపత్రి ఏర్పాటుచేసి సాధారణ ప్రజానీకానికి అందుబాటులో వైద్యం అందించడం అభినందించదగిన విషయమన్నారు.ఆరోగ్యశ్రీ వసతులతో కాక్లియర్ ఇంప్లాంట్ ఆపరేషన్లు చేసే రాష్ట్రంలోని కొన్ని ఆసుపత్రుల్లో మధుమణి ఆసుపత్రి ఒకటి కావడం రాయలసీమ ప్రాంత ప్రజల అదృష్టం అన్నారు. వైద్యులు ప్రజల ప్రాణాలను కాపాడడానికి ప్రయత్నిస్తారని, కొన్ని సందర్భాలలో రోగి పరిస్థితుల దృష్ట్యా మరణించిన సందర్భంలో వైద్యులపై, ఆసుపత్రి సిబ్బందిపై దాడులకు దిగడం సరి కాదన్నారు.వెదుర్ల రామచంద్రరావు మాట్లాడుతూ డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ మణిదీప్ పేదలకు ఖరీదైన ఉచిత శస్త్ర చికిత్సల సేవలు అందించడం ఈ ప్రాంత ప్రజలకు గొప్ప వరం అన్నారు. రాష్ట్ర ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ మధుమణి ఆసుపత్రి సేవలు, డాక్టర్ మధుసూదన్ రావు సామాజిక,వైద్య, విద్యా సేవలు వైద్యులందరికీ ఆదర్శప్రాయం అన్నారు.ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ఈ శిబిరాన్ని భవిష్యత్తులో కూడా నిరంతరం కొనసాగాలని కోరారు. భూమా విఖ్యాత్ రెడ్డి మాట్లాడుతూమధుమణి ఆసుపత్రి సేవలను ప్రశంసించారు. అతిథుల చేతుల మీదుగా ముగ్గురికి వినికిడి యంత్రాలను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల 12వ వార్డు కౌన్సిలర్ ఖండే శ్యామ్ సుందర్ లాల్,డాక్టర్ నాగమణి,డాక్టర్ మణిదీప్, డాక్టర్ రోహిత్,నంద్యాల ఐఎంఏ నాయకులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి, డాక్టర్ జఫరుల్లా, మధుమణి కుటుంబ సభ్యులు డాక్టర్ మధుప్రీతి ,సింధూ, బొగ్గరపు నాగరాజు ఉచిత శస్త్ర చికిత్స శిబిరంలో ఆపరేషన్ చేయించుకోబోయే ప్రజలు,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.మధుమణి ఆసుపత్రి తరుపున అతిథులను ఘనంగా సత్కరించారు.

# గీతామందిరం కాలనీలో కంపు-కంపు

- సంవత్సరాలుగా పారుశుద్ధ్యపనులు చేపట్టలేదంటూ కాలనీవాసులు మొర
- అంటురోగాలకు నిలయంగా మారిన గీతామందిరం కాలనీ
- లబోదిబో మంటున్న కాలనీవాసులు



ఇంటిపక్కనే మురుగునీటితో దుర్వాసన వెదజల్లుతున్న కాలువ



చెత్తాచెదారంతో పేరుకుపోయిన కాలువ

**కోసిగి మేజర్ న్యూస్:** కోసిగి గ్రామ నడిబొడ్డున ఉన్న గీతామందిరం కాలనీలో అడుగుపెడితే దుర్వాసన, మురుగునీటి కాల్వలు నీటితో నిండిన కాల్వలు దర్శనమిచ్చి కాలనీ అంతా కంపు-కంపు కొడుతుందని కాలనీవాసులు లబోదిబో మంటున్నారు. దాదాపుగా సంవత్సరాలు గడుస్తున్నా.. ఇప్పటికీ ఎలాంటి పారిశుద్ధ్య పనులు చేపట్టకుండా పంచాయితీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. ఇళ్ళపక్కనే చెత్తా చెదారంతో నిండిన మురుగునీటితో నిండిన కాలువలు కళకళలాడుతున్నాయి. ఎక్కడికక్కడే మురుగునీరు నిల్వఉండి చెత్తాచెదారంతో నిండి ఉన్న కాల్వల నుండి పెద్దెత్తున దుర్వాసన వెద జల్లుతుందని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. పంచాయితీ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడంలేదని కాలనీవాసులు వాపోతున్నారు. ఎక్కడపడితే అక్కడ మురుగునీటితో దిబ్బలుదిబ్బలుగా పడిఉందని, పారుశుద్ధ్యపనులు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

- భక్తులతో కిటకిటలాడిన సాయిబాబా ఆలయం



కాశిరెడ్డినాయన దేవాలయంలో భక్తుల పూజలు

**గడివేముల, మేజర్‌న్యూస్ :** గడివేముల మండలంలో ఆదివారం గురుపౌర్ణమి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. గురువుకు సమాజంలో అత్యుత్తమ స్థానం ఇవ్వడం సంప్రదాయంలో భాగంగా వస్తున్నది. గురువును బ్రహ్మ, విష్ణు, మహేశ్వరునిగా పూజించడమనేది ఆనవాయితీ. అజ్ఞానం అనే అంధకారాన్ని పోగొట్టి విజ్ఞాన జ్యోతులు వెలిగించే వ్యక్తే గురువు. విద్యా బుద్ధులు నేర్పి వికాసం వైపు నడిపించే మహోన్నత వ్యక్తి గురువు. ఆషాడమాసంలో వచ్చే పౌర్ణమిని గురుపౌర్ణమిగా నిర్వహించడం ఆచారం. వేదాలు రచించిన వ్యాసుడు జన్మించిన రోజుగా ప్రజల నమ్మకం. జగతిని జాగృతపరిచిన గురుదేవులను గురుపౌర్ణమి రోజున పూజించడం ఆనవాయితీ. మండలంలోని చిందుకూరు, గడివేముల సాయిబాబా ఆలయాలకు భక్తులు ఉదయం నుంచే బారులు తీరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాలలో గురుపౌర్ణమి సందర్భంగా దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. గ్రామాల్లోని శివాలయాలలో, ఆంజనేయ స్వామి దేవాలయం నందు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం మరియు చెన్నకేశవ స్వామి ఆలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. దుర్వేసి బాట సమీపాన కాశిరెడ్డి నాయనకు దుర్వేసి గ్రామానికి చెందిన రామసుబ్బారెడ్డి, హైమావతి, రాజశేఖర్‌రెడ్డి, కాశిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాసిరెడ్డి నాయనకు తెలుగుదేశం పార్టి సోషల్ మీడియా కోఆర్డినేటర్ సుభద్రమ్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురుపౌర్ణమి సందర్భంగా వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

స్థాయి సంఘం కమిటీకి

# నామినేషన్ దాఖలు

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:**

నగర పాలక స్థాయి సంఘం కమిటీ సభ్యులు ఎన్నికకు నాలుగోరోజు ఆదివారం నామినేషన్ దాఖలమైంది. నగర పాలక కార్యాలయంలో మేనేజర్ చిన్నరాముడుకు 15వవార్డు కార్పొరేటర్ ఎస్.శివమ్మ(టీడీపీ) తన నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నాగరాజు, క్లర్క్ జీఎం శ్రీకాంత్ పాల్గొన్నారు.



నామినేషన్ పత్రాలు అందజేస్తున్న దృశ్యం

# కళకళలాడిన సాయినాధుని ఆలయాలు



సాయిబాబ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**మహానంది, మేజర్‌న్యూస్:** మహానంది మండలంలో వెలసిన సాయినాధుని ఆలయాలు భక్తులతో కళకళలాడాయి. ఆదివారం గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని వేలాదిమంది భక్తులు సాయినాదునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని తిమ్మాపురం, గాజులపల్లి అల్లీనగరం గ్రామంలో వెలసిన సాయినాధుని ఆలయంలో పూజలతో పాటు సాయినామ సంకీర్తనలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. బుక్కాపురం సదానంద ఆశ్రమంలో మహానంది సమీపంలోని జనశంకర తపోవనం ఆశ్రమంలో వివిధ ఆశ్రమాలలో గురు పూజోత్సవాలు నిర్వహించారు. సత్సంగాలు నిర్వహించారు.

# భక్తి శ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుకలు

-బండిఆత్మకూరులో బాబా చిత్రపటం ఊరేగింపు



ప్రత్యేక ఆలంకరణలో సాయిబాబా

**బండిఆత్మకూరు రూరల్, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని బండిఆత్మకూరులో గురుపౌర్ణమి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక సాయిబాబా ఆలయం నందు నిర్వాహకులు వెంకటస్వామి,సుబ్బారెడ్డి, సాయి, సుమంత్ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. సాయిబాబాకు ఆదివారం తెల్లవారుజామున నుండే అభిషేకాలు, అర్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించి బాబా విగ్రహాన్ని పూలతో ముస్తాబు చేసి అలంకరించారు. భక్తుల కోసం ఆలయ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేసి భోజన వసతులు కల్పించారు. అనంతరం సాయిబాబా చిత్రపటాన్ని గ్రామంలో ఊరేగింపు చేశారు. మండలంలోని వివిధ గ్రామాల ప్రజలతో పాటు బండిఆత్మకూరు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున సాయిబాబాబను దర్శించుకొని పూజలు చేశారు.

# పెండేకల్లులో ముమ్మరంగా పారిశుధ్య పనులు



ట్యాంకులను శుభ్రం చేస్తున్న దృశ్యం

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని పెండేకల్లు గ్రామంలో ఆదివారం గ్రామ పంచాయతీ సిబ్బంది ముమ్మరంగా పారిశుధ్య పనులు చేశారు. ప్రస్తుతం కాలంలో సీజనల్ వ్యాధులు సంభవించే అవకాశం ఉండటంతో వాటి నివారణకు ముందు జాగ్రత్తగా పెండేకల్లు గ్రామ పంచాయతీలో సర్పంచ్ లీలావతి, పంచాయతీ కార్యదర్శి రాజునాయక్ ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు జరిగాయి. గ్రామంలో అక్కడక్కడ పేరుకపో యిన చెత్త, గ్రామ చివరన నిల్వ ఉన్న చెత్త, డ్రైనేజీలలో పేరుకపోయిన చెత్తను జేసీబీ ద్వారా ట్రాక్టర్‌లో వేసి డంప్‌యార్డుకు తరలించారు. గ్రామాల్లోని ట్యాంకులను శుభ్రం చేయించి క్లోరినేషన్ చేశారు. దోమల నివారణఖు ఫాగింగ్ చేయించారు. ఈ పనులకు సంబంధించిన విషయాలను గ్రామ పంచాయతీ రికార్డుల్లో నమోదు చేశారు.

# శభాష్‌పురంలో ముగిసిన మొహర్రం వేడుకలు



యేటికి వెళ్తున్న పీర్లు

**తుగ్గలి, మేజర్‌న్యూస్:**

మండల పరిధిలోని శభాష్‌పురం గ్రామంలో ఆదివారం సాయంత్రం పీర్లస్వాములు యేటికి వెళ్లడంతో మొహరం వేడుకలు ప్రశాంతంగా ముగిశాయి. గత మూడురోజుల నుంచి గ్రామంలో ప్రజలు మొహరం వేడుకలు జరిగాయి. పీర్లస్వాములకు భక్తులు చక్కెర తులాభాఆలు ఇచ్చి మొక్కులు సమర్పించుకున్నారు. సర్పంచ్ పుష్పవతి, ఎంపీటీసీ రామాంజినమ్మ, మాజీ సర్పంచ్ హనుమంతు, వైసీపీ నాయకులు రాఘవరెడ్డి, గుట్టుపల్లి రవి, టీడీపీ నాయకులు గంగసాని మోహన్, శ్రీరాములు, వీఆర్ఏ శేఖర్, తుగ్గలి ఇంజనీరింగ్ అసిస్టెంట్ రాజేష్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పత్తికొండ రూరల్ సీఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, జొన్నగిరి ఎస్ఐ చంద్ర ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# మదాసి కురువ సంఘం జిల్లా కన్వీనర్ ఎన్నిక

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:**

కర్నూలు నగరంలోని రేణుక ఎలమ్మ గుడి ఆవరణలో ఆదివారం మదారి కురువ ఎస్సీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు సుంకన్న, మదాసి కురువ అధ్యక్షతన జిల్లా కన్వీనర్‌గా ఎం.నాగరాజుతోపాటు 26మండలాల కన్వీనర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కన్వీనర్లు మీకు ఇచ్చిన బాధ్యతను నెరవేర్చాలన్నారు. సంఘంలో పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు కార్యక్రమాలను చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు చంద్రశేఖర్, కలుగొట్ల శివన్న, భరత్‌కుమార్, ఎర్రకోట మల్లప్ప, జిల్లా గౌరవ అధ్యక్షుడు నగరి నాగభూషణం పాల్గొన్నారు.

సూర్య



# భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుకలు

- సాయినామస్మరణతో మారుమ్రోగిన ఆలయ ప్రాంగణం
- కన్నుల పండుగగా బాబా రథోత్సవం



అంగరంగవైభవంగా రథోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

**ఆత్మకూరు, మేజర్ న్యూస్:** పట్టణంలో వెలిసిన శ్రీసాయిబాబా దేవాలయంలో స్వస్తి శ్రీ క్రోధినామ సంవత్సర ఆషాఢ శుద్ధ పౌర్ణమి ఆదివారం అత్యంత భక్తి శ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుకలను నిర్వహించారు. గురుపౌర్ణమిని పురస్కరించుకొని సాయిబాబా ఆలయాన్ని ప్రత్యేకంగా పూలు, విద్యుదీపాలతో అలంకరించారు. శ్రీసాయినాథుడు ప్రత్యేకంగా అలంకరణలో భక్తులు దర్శనమిచ్చాడు. గురుపౌర్ణమిని పురస్కరించుకొని అధిక సంఖ్యలో భక్తులు ఆలయాన్ని చేరుకోని బాబాను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కలియుగ దైవం, అభయ ప్రదాత శ్రీశ్రీశ్రీ షిర్డి సాయినాథ గురువరేణ్యులకు ప్రత్యేక పూజలు, శ్రీసాయిసత్య వ్రతము, వైభవంగ అలంకారం , అలంకార పూజలు నిర్వహించారు. ఉదయం 6 గంటలకు కాకడ హారతి, ఉదయం 7.30 గంటల నుండి బాబాకు నవవిధ అభిషేకాలు, పుష్పార్చన, మంగళహారతి,. 10.30 గంటల నుంచి బాబాకు ప్రత్యేక



ప్రత్యేక అలంకారంలో శ్రీసాయిబాబా, భక్తులకు అన్నదాన కార్యక్రమం చేస్తున్న దృశ్యం

అలంకారం, అలంకార దర్శనం, తీర్థప్రసాదాల వితరణ గావించారు. సాయిబాబాకు ప్రత్యేక పూజలు చేసేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఆలయం ప్రాంగణం సాయి నామస్మరణతో మారుమ్రోగింది, ఆలయం భక్తులతో కిటకిటలాడింది. సాయంత్రం అశేష భక్తజనం మధ్య ప్రత్యేక డప్పు వాయిద్యాలు, కోలాటలతో కన్నుల పండుగగా రథోత్సవం సాగింది. సాయిబాబా ఆలయం వద్ద నుంచి రథోత్సవం ప్రారంభమై కెజి రోడ్డు వెంట సాగి ఆర్టిసిబస్టాండ్, గౌడు సెంటర్ మీదుగా తిరిగి ఆలయం చేరుకుంది. ఈ రథోత్సవాన్ని చూసేందుకు కులమతాలకు అతీతంగా రోడ్డపైకి ప్రజలు రావడంతో కిక్కిరిసిపోయింది. మధ్యాహ్నం భక్తాదులకు భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా నారాయణ పాఠశాలకు చెందిన విద్యార్థులు భక్తులకు భోజనాలను పంపిణీ చేశారు. రాత్రి 9 గంటలకు సాయిబాబాకు సేజ్ హారతి నిర్వహించినటుల శ్రీషిర్డి సాయిబాబా సేవా సమితి, భక్తబృందం తెలిపారు. గురుపౌర్ణమి సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# కేంద్రంలో ఎంపీ బైరెడ్డి శబరికి పలు పనులు అప్పగింత



ముఖ్యమంత్రి నుంచి పనివిభజన పుస్తకాన్ని ఎంపీ బైరెడ్డి శబరికి అందజేస్తున్న దృశ్యం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఎన్‌డీఏ కూటమి తరపున రాష్ట్రంలో గెలిచిన లోక్‌సభ సభ్యులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పనివిభజన చేశారు. ప్రతి ఎంపీకి కేంద్రంలో కొన్ని శాఖలు కేటాయించారు. ఇందులో భాగంగా నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి బైరెడ్డి శబరికి కూడా కేంద్ర ప్రభుత్వ విద్య, మహిళా శిశు సంక్షేమం, నైపుణ్య శిక్షణ, స్వయం ఉపాధి కల్పన శాఖలు కేటాయిస్తూ పనులు అప్పగిస్తూ ఆమేరకు పుస్తకాన్ని సీఎం అందజేశారు. రాష్ట్ర మంత్రులను సమన్వయం చేసుకుని రాష్ట్రానికి కేంద్ర ద్వారా నిధులు రాబట్టేందుకు కృషి చేయాలని నారా చంద్రబాబు నాయుడు ఎంపీలకు బాధ్యత అప్పగించారు. పార్లమెంట్‌లో తనకు అప్పగించిన కేంద్ర ప్రభుత్వ శాఖల ద్వారా రాష్ట్రానికి నిధులు తెచ్చేలా కృషి చేస్తానని ఢిల్లీలో బాధ్యత అప్పగించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆదివారం ఎంపీ బైరెడ్డి శబరి కృతజ్ఞతలు తెలిపారు.

# ఆళ్లగడ్డలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణం ఎంవి నగర్ లో వెలసిన సాయిబాబా ఆలయంలో ఆదివారం గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలను ప్రత్యేకంగా అలంకరించారు. సాయిబాబా విగ్రహానికి విద్యుత్ దీపాలంకరణ చేశారు. భారీగా తరలి వచ్చిన భక్తులు సాయిబాబాను దర్శించి ప్రత్యేక పూజలు జరిపారు. గురు పౌర్ణమి సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తులతో నిండిపోయాయి. మహిళలు టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. వేలాదిగా తరలివచ్చిన భక్తులకు సాయిబాబా సేవకులు అన్న ప్రసాద వితరణ చేశారు.

# శ్రీరామాలయంలో శతాబ్ది బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**కర్నూలు కల్చలర్, మేజర్‌న్యూస్:** నగరంలోని శ్రీరామాలయంలో ఆదివారం శతాబ్ది బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉదయం స్వామివార్లకు ఊంజలసేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు చిలుకూరు ప్రభాకర్ వంద సంవత్సరాల స్టిక్కర్‌ను ఆవిష్కరించి భక్తులకు అందజేశారు. శ్రీతిరుపాల్ శ్రీ రామావధూత భజన బృందం భజన కార్యక్రమం, శ్రీ సూర్య కళ కల్చలర్ అకాడమీచే సంగీత విభావరి నిర్వహించారు. అఖిల భారత కరివేన నిత్యాన్నదాన సత్రం కార్యదర్శి డాక్టర్ వేణుగోపాల్ అన్నదాన ప్రసాద సేవను ప్రారంభించారు. ఏల్కూరుద్వారకనాథ్, విట్టల్‌శెట్టి, సత్యప్రియ, మాళిగి వ్యాసరాజ్, మాళిగిభానుప్రకాష్, శ్రీహరి, విఠల్‌రావు, సందడి మహేష్, మాణ్యిరెడ్డి, దినేష్, ఉదయ్, శ్యామ్,నరసింహామూర్తి పాల్గొన్నారు.



# ఏపీ సరిహద్దుకు చేరుకున్న తుంగభద్రమ్మ..

**ఎల్ ఎల్ సి కెనాల్ లో గంగమ్మకు పూజలు చేసిన టి.బి. అధికారులు..**

**హాలహర్వి, మేజర్ న్యూస్ :** కర్ణాటకలోని హొస్పెట్ వద్ద నిర్మించిన తుంగభద్ర డ్యామ్ కు వరద నీరు భారీగా చేరుతుండడంతో అధికారులు తాగునీటి కోసం నీటిని హెచ్ ఎల్ సి,ఎల్ ఎల్ సి కెనాల్ లకు నీటిని విడుదల చేశారు.అందులో భాగంగా డ్యామ్ నుండి 3213 క్యూసెక్కుల నీటిని వివిధ అవసరాల కోసం విడుదల చేశారు.కర్ణాటక నుండి ఏపీ సరిహద్దు అయిన చింతకుంట కు ఆదివారం ఎల్ ఎల్ సి నీరు చేరుకోగా డ్యామ్ ఎస్ డి ఓ హసిన్ భాష, జె. ఈ లు మహేష్ రెడ్డి,దుర్గా ప్రసాద్,శ్రీకాంత్ నాయక్, సెక్యూరిటీ ఫీల్డ్ ఆఫీషర్ ప్రకాష్ రెడ్డి, సిబ్బంది పూజలు చేశారు. డ్యామ్ లో 80 టీఎంసీల నీరు ఉండడంతో ఇంకా వరద నీరు భారీగా చేరుతుంది.మరో వారం రోజుల్లో డ్యామ్ పూర్తి స్థాయికి నీటిమట్టానికి చేరుకుంటుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఏడాది వర్షాలు సంవృద్ధిగా కురిసి రైతులు సంతోషంగా ఉండాలని వారు గంగమ్మను కోరుకున్నట్లు తెలిపారు.



ఎల్ ఎల్ సి కెనాల్ లో గంగమ్మ కు పూజలు చేస్తున్న టిబి అధికారులు,

# మన ఎమ్మెల్యేలు సమస్యలపై 'గళం' వినిపిస్తారా?

(మొదటిపేజి తరువాయి..)

ఉమ్మడి జిల్లాలో కర్నూలు జిల్లా పశ్చిమ భాగం అనేక సమస్యలను ఎదుర్కొంటూ కరవు కష్టాలకు చిరునామాగా మారింది. ఇక్కడి నుండి ప్రతి ఏటా లక్షలాది మంది పొట్ట చేతపట్టుకుని దూర ప్రాంతాలకు వలసలు వెళ్లడం సర్వ సాధారణంగా మారింది. ఈ సమస్యను పరిష్కరిస్తామంటూ ప్రభుత్వాలు ఇస్తున్న హామీలు బుట్ట దాఖలా అవుతున్నాయే తప్ప సమస్యల కష్టాలు మాత్రం గట్టెక్కడం లేదు. సాగు నీరు లేకపోవడం, చేసేందుకు పని దొరకకపోవడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లయినా ఈ సమస్యలతో ఇంకా ఇక్కట్లు తప్పకపోవడం ఇక్కడి జనం చేసుకున్న పాపమేనేమో. ఆలూరు, పత్తికొండ, మంత్రాలయం, ఎమ్మిగనూరు నియోజకవర్గాల్లో ఈ పరిస్థితి ప్రతి ఏటా తలెత్తుతోంది. తుంగభద్రనదీ జలాలు చెంతనే వెళుతూ కృష్ణానదిలో విలీనమవుతూ ప్రతి ఏటా వందలాది టిఎంసిలు వృధా అవుతున్నా ఆ నీటిని పశ్చిమ ప్రాంతానికి అందించేందుకు అవకాశాలున్నా చుక్క నీటిని కూడా అందించే ప్రాజెక్టులు పూర్తి చేయలేకపోతున్నారు. వేదవతి, ఆర్డీఎస్ లాంటి ప్రాజెక్టులను గత ప్రభుత్వం ప్రారంభించినా ఆపేసింది. తాజా ప్రభుత్వం ఈ రెండు ప్రాజెక్టులతో పాటు గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణానికి కూడా 2018లో నిధులు మంజూరు చేసింది. అలాగే 68 చెరువులకు నీటిని నింపే ప్రాజెక్టుకు కూడా గత తెదేపా ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. అదిప్పటి వరకు పూర్తి కాలేదు. గురురాఘవేంద్ర ప్రాజెక్టు రైతాంగానికి ఉపయోగపడడం లేదు. ఎల్‌ఎల్‌సి కింద కూడా కొన్నేళ్లుగా కేటాయించిన జలాలు అందడం లేదు. కర్నాటక నాన్‌ఆయకట్టు ఫలితంగా ఈ పరిస్థితి నెలకొంది. అనేక ఎత్తిపోతల పథకాలు కూడా పనికి రాకుండా పోయాయి. తుంగభద్రనదీ జలాలను సక్రమంగా మల్లించుకోగలిగితే పశ్చిమ ప్రాంతం సస్యశ్యామలమయ్యే అవకాశాలున్నా అన్ని ప్రభుత్వాలూ నిర్లక్ష్యం చేస్తూనే వస్తున్నాయి. వలసల నివారణకు సాగునీటి సమస్య ప్రధానంగా కనిపిస్తోంది. వలసలు పెద్ద సమస్యగా మారినా గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులోనూ విభజిత కర్నూలు జిల్లా వెనుకబడి ఉండడం అధికారుల పని తీరుకు, వెనుకబాటుతనానికి గురవుతున్న పేదలపై ప్రభుత్వానికి ఎంత శ్రద్ధ ఉందన్నది అర్థమవుతోంది. మరి ఈ పరిస్థితులను మన ఎమ్మెల్యేలు అసెంబ్లీలో కళ్లకు కట్టినట్లు వివరిస్తారా? సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నుండి నిధులు రాబట్టగలరా? చూడాలి.

ఇక, ఉమ్మడి జిల్లాకు వైద్య సేవలు అందిస్తున్న కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో సమస్యలు తిష్టవేశాయి. 1500 పడకల ఆసుపత్రిలో సమస్యలు సాధారణమే అయినా కొంత మంది వైద్యులు ప్రైవేట్ వైద్య రంగంపై చూపిస్తున్న శ్రద్ధ ఇక్కడ చూపించకపోవడం, డాక్టర్ల మధ్య రాజకీయ వైరాలు రోగులకు ఇక్కట్లు తెచ్చి పెడుతున్నాయి. సూపర్‌స్పెషాలిటీస్ ఉన్న వైద్య విభాగాల్లో అనేక సమస్యలు తిష్ట వేశాయి. ఇక, క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణం ఇంకా తాబేటి నడకన నడుస్తోంది. ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణానికి కేంద్రప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు విడుదల చేస్తున్నా పనులు మాత్రం పూర్తి కావడం లేదు. తాజా ఎమ్మెల్యేలకు ఇదో పెద్ద సవాలేననడంలో సందేహం లేదు. ఇక, హైదరాబాద్-బెంగళూరు జాతీయ రహదారిలో ఓర్వకల్లు వద్ద ఉన్న ఇండస్ట్రియల్ పార్కుకు కొత్తగా పరిశ్రమలను తీసుకురావడం ఎమ్మెల్యేలకు పెద్ద సవాల్‌లాంటిదే. పరిశ్రమలశాఖకు ప్రాతినిధ్యం వహిస్తున్న భరత్‌కు ఇదో పెద్ద సవాల్ అనడంలో సందేహం లేదు. 33వేల ఎకరాలకు పైగా స్థలం అందుబాటులో ఉన్నా, విమానాశ్రయం కూడా అక్కడే ఉన్నా పరిశ్రమల యాజమాన్యాలు ఇటు వైపు చూడడం లేదు. ఒక్క ఐరన్‌ఓర్ పరిశ్రమ పనులు మాత్రమే ముందుకు సాగుతున్నాయి. కొత్తగా అనేక పరిశ్రమలు ఏర్పాటు చేసుకునే అవకాశాలను ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు సాధించుకు రాగలుగుతారా? అన్నది ఆసక్తికరమే.

ప్రధానంగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో కృష్ణానది యాజమాన్య బోర్డు ఏర్పాటు అంశం అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యేలు స్పృషించే సాహసం చేస్తారా? అన్నది చూడాలి. కృష్ణానది ప్రధాన వనరులన్నీ ఇక్కడే ఉన్నా తెదేపా ప్రభుత్వం అప్పట్లో విజయవాడలో ఈ కార్యాలయం ఏర్పాటు చేసేందుకు ప్రయత్నించగా, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం దాన్ని విశాఖకు తరలించే ప్రయత్నం చేసింది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో కెఆర్‌ఎంబి కార్యాలయం ఉండడం సముచితమంటున్న నిపుణుల మాటలను ఎమ్మెల్యేలు ప్రభుత్వం దృష్టికి తీసుకు రాగలుగుతారా? చూడాలి. అలాగే కెసి కెనాల్‌కు ఆయువు పట్టు లాంటి అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌ను మూసేసి ఏళ్లు అవుతున్నాయి. కెసి కెనాల్‌కు కేటాయించిన నికరజలాలను నిల్వ చేసుకునేందుకు కాసింతే ఉండగా అందులో అలగనూరును మరమ్మత్తుల పేరుతో మూసేయడం కెసి కెనాల్‌కు పెద్ద శాపమేననడంలో సందేహం లేదు. ఈ సమస్యను కూడా అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి నిధులు విడుదల చేయించుకోవలసిన బాధ్యత మన ఎమ్మెల్యేలపై ఉంది. మరి చెప్పుకుంటూ పోతే చేంతాడూ సరిపోని సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో మన ఎమ్మెల్యేలు సాధించుకురాగలుగుతారా? తొలి సమావేశాల్లో వారు ఎలా వ్యవహరించబోతున్నారనే దానిపై ఆధారపడి ఉంటుందనడంలో ఎలాంటి సందేహం లేదు.